www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 4 సంచిక -99 శుక్రవారం 24 జులై 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు 8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

# బిఆర్ఎస్, బిజెపిలు రెండూ ఒక్కటే

మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి





**ప్రధాన్ రాజీనామాను ఎందుకు డిమాండ్ చేయడం లేదు?**

**అందుకే అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నాం**

**ఓటు లేకపోతే పథకాలు పోతాయని హెచ్చరిక**

**గ్లోబరీనా ముమ్మాటికీకేటీఆర్ బినామి సంస్థ**

**గ్లోబరీనా తప్పిదాల వల్ల 27 మంది బలి**

**పేరు మార్చుకుని పరీక్షల కాంట్రాక్ట్ పొందింది**

**గ్లోబరీనా తప్పిదాలకు కెటిఆర్ క్షమాపణలు చెప్పాలి**

**హైదరాబాద్,జులై 23(ప్రజావినికిడి):**
గ్లోబరీనా ముమ్మాటికీ కేటీఆర్ బినామి సంస్థ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోమారు ఆరోపించారు. గురువారం మీడియాతో నిర్వహించి చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. గ్లోబరీనా తప్పిదాల వల్ల 27 మంది చనిపోయారని.. ఆ సంస్థ పేరు

మిగతా 2లో.

## పేపర్ లీక్ కేసుల విచారణ కోసం ఫాస్ట్-ట్రాక్ కోర్టు

ఎక్స్ వేదికగా స్పందించిన ప్రధాని మోడీ




**కొత్త యాంటీ-చీటింగ్ చట్టం కింద పేపర్ లీకేజీ కేసుల విచారణ**

**దోషులుగా తేలితే 5 ఏళ్ల జైలు, రూ.10 లక్షల వరకు జరిమానా**

**తొలి దశలో నాలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక కోర్టుల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం**

**యువత భవిష్యత్తుతో ఆడుకునే వారిని వదిలిపెట్టేది లేదన్న మోదీ**

**న్యూఢిల్లీ,జులై 23(ప్రజావినికిడి):**
దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పేపర్ లీకేజీ కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడేలా, వేగంగా న్యాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేసింది. ఈ మేరకు ఫాస్ట్-ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయనున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన గంటల వ్యవధిలోనే ఈ ప్రక్రియను మొదలుపెట్టింది. నీట్ పేపర్ లీకేజీ కేసులో

మిగతా 2లో.

## ఎల్‌నినోతో రాష్ట్రంలో తీవ్ర వర్షాభావం

అధికారులతో మంత్రి పొన్నం సమీక్ష

కార్యాచరణతో ముందుకు సాగాలని సూచన



**సిద్దిపేట,జులై 23((ప్రజావినికిడి):**
ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. దీనినుంచి బయటపడేలా కార్యాచరణతో సాగాలని అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఐఓసీ కార్యాలయంలో సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు, అధికారులతో ఎల్‌నినో ప్రభావంపై మంత్రి పొన్నం ప్రభాకర్

మిగతా 2లో.

## చేనేత కుటుంబాలకు ఏటా రూ.25వేలు

**గోదావరి పుష్కరాలకు రూ.50 కోట్లు మంజూరు**

**కొత్తగా నేతన్నల సేవలో పథకం అమలు**

**భీమవరంలో తొలి మహిళా ప్రైవేట్ వర్సిటీ ఏర్పాటు**

**మార్క్‌ఫెడ్‌కు రూ.300 కోట్ల రుణానికి ప్రభుత్వం గ్యారంటీ**

**భోగాపురం విమానాశ్రయం పనుల పురోగతిపై సుదీర్ఘంగా చర్చ**

**కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి**

**అమరావతి,జులై 23(ప్రజావినికిడి):**
గోదావరి పుష్కరాల సమర్థ నిర్వహణకు రూ.50 కోట్లు మంజూరుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. 'నేతన్నల సేవలో' పథకం అమలుకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసిందని చెప్పారు. ఈ పథకం కింద చేనేత కుటుంబాలకు ఏటా రూ.25వేల ఆర్థికసాయం అందించనున్నట్లు వివరించారు. మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న పలు నిర్ణయాలను మీడియాకు ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో మొదటి ప్రైవేటు మహిళా యూనివర్సిటీ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. భీమవరంలో విష్ణు ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ పేరిట దీన్ని

మిగతా 2లో.




## విద్యార్థులపక్షాన మేం ఉన్నాం

**: గాంధీ స్మృతి వద్ద రాహుల్ గాంధీ నిరసన దీక్ష**

**నీట్-యూజీ 2026 పేపర్ లీక్ బాధితులకు విపక్షాల మద్దతు**

**గాంధీ స్మృతి వద్ద రాహుల్ గాంధీ నేతృత్వంలో నిరసన కార్యక్రమం**

**మొబైల్ ఫ్లాష్‌లైట్లతో విద్యార్థులకు సంఘీభావం తెలిపిన ఎంపీలు**

**కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్**

**విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని స్పష్టం**



2లో.

## మన ఎర్రచందనాన్ని దేశంలో ఎక్కడ దాచినా వదలొద్దు

**ఎర్రచందనం స్మగ్లింగ్‌పై ఉక్కుపాదం మోపాలని అధికారులకు పవన్ ఆదేశం**

**స్మగ్లర్లతో పాటు కింగ్ పిన్‌లపైనా కఠిన చర్యలు తీసుకోవాలని సూచన**

**నిఘా కోసం డ్రోన్లు, ఆధునిక టెక్నాలజీ వినియోగించాలని దిశానిర్దేశం**

**గత రెండేళ్లలో 1239 మంది అరెస్ట్, 12 మందిపై పీడీ చట్టం ప్రయోగం**

**స్మగ్లింగ్ కేసుల్లో 95 శాతానికి పెరిగిన శిక్షల రేటు అని తెలిపిన అధికారులు**

**అమరావతి,జులై 23(ప్రజావినికిడి):**
రాష్ట్రంలో ఎర్రచందనం స్మగ్లింగ్‌ను సమూలంగా నిర్మూలించాలని, అక్రమ రవాణాపై 'జీరో టాలరెన్స్' విధానాన్ని అత్యంత కఠినంగా అమలు చేయాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రానికి చెందిన

మిగతా 2లో.





## సీఎం రేవంత్‌కు కేటీఆర్ లీగల్ నోటీసులు..

**48 గంటల్లో క్షమాపణ చెప్పాలని డిమాండ్**

**గ్లోబరీనా టెక్నాలజీస్‌పై చేసిన ఆరోపణలపై వివాదం**

**48 గంటల్లోగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్**

**లేదంటే పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరిక**

**హైదరాబాద్,జులై 23(ప్రజావినికిడి):**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లీగల్ నోటీసు పంపారు. గ్లోబరీనా టెక్నాలజీస్ సంస్థతో తనకు సంబంధాలు ఉన్నాయంటూ చేసిన ఆరోపణలపై 48 గంటల్లోగా బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో పరువు నష్టం

మిగతా 2లో.

## విద్యార్థులకు సకాలంలో యూనిఫామ్‌లు

**నాణ్యతలో రాజీపడకుండా సరఫరా**

**క్యూర్ పరిధిలో మంచినీటి ప్రణాళికలు**

**అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్,జులై 23(ప్రజావినికిడి):**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే యూనిఫామ్‌ల నాణ్యతలో రాజీపడబోమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పంపిణీలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థుల యూనిఫామ్‌లపై అధికారులతో సీఎం సమీక్షించారు.

విద్యార్థుల యూనిఫామ్‌లు త్వరగా సరఫరా చేసేలా సంస్థలపై ఒత్తిడి తేవాలి. ఆగస్ట్ 15 నాటికి విద్యార్థులకు వాటిని అందించాలన్నారు. ఆ తర్వాత ప్రతి విద్యార్థి నుంచి అభిప్రాయాన్ని సేకరించాలి. ఆ అభిప్రాయాల ఆధారంగా వచ్చే ఏడాది యూనిఫామ్‌లు పంపిణీ చేయాలి. గత ప్రభుత్వ హయాంలో ఈ విషయంలో అడ్డగోలుగా

మిగతా 2లో.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శుక్రవారం 24 జులై 2026

## ఏఐటీయూసీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులుగా బొడ్డుపల్లి కిషన్, ప్రధాన కార్యదర్శిగా కమతం యాదగిరి ఎన్నిక




**హిమాయత్ నగర్,(ప్రజావినికిడి):** ఏఐటీయూసీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులుగా బొడ్డుపల్లి కిషన్, ప్రధాన కార్యదర్శిగా కమతం యాదగిరి ఎన్నికైనట్లు ఏఐటీయూసీ ఉపప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ ప్రకటించారు. హైదరాబాద్, హిమాయత్ నగర్, సత్యనారాయణ రెడ్డి భవన్ లో గురువారం జరిగిన ఏఐటీయూసీ హైదరాబాద్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో నూతన అధ్యక్షులుగా బొడ్డుపల్లి కిషన్, ప్రధాన కార్యదర్శిగా కమతం యాదగిరి లతోపాటు గౌరవ అధ్యక్షులుగా పి. వెంకటయ్య, కార్యనిర్వారక అధ్యక్షులు హసీనా బేగం, ఉపాధ్యక్షులుగా కే.రమేష్, ఎం.లక్ష్మి బాయ్, రాజమౌళి, ఎంఎస్.మూర్తి, కొమరెల్లి బాబు, ఉప ప్రధాన కార్యదర్శిగా చెట్టుకింది శ్రీనివాస్, సహాయక కార్యదర్శులుగా జి.నరసయ్య, ఉమర్ ఖాన్, మల్లేష్ రావు, రవి కిషోర్,ఎన్. శ్రీకాంత్,ఎం. పార్వతి, కోశాధికారిగా పి. రేణుక తోపాటు 44 మంది జిల్లా సమితి సభ్యులుగా ఎన్నుకున్నట్లు నరసింహ తెలిపారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కిషన్, కమతం యాదగిరి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన కార్మిక వ్యతరేక 4 లేబర్ కోడ్ల రద్దు చేసే వరకు అలాగే కార్మికుల సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా ఏఐటీయూసీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

## ప్రిన్స్ మహేష్‌బాబు దంపతులను వివాహ వేడుకకు ఆహ్వానించిన "బండ్ల గణేష్"




**షాద్ నగర్,(ప్రజావినికిడి):** టాలీవుడ్ ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేష్ తన కుమార్తె జనని వివాహ వేడుకకు ప్రముఖులను ఆహ్వానిస్తున్నారుఈ క్రమంలో ప్రముఖ నటుడు ప్రిన్స్ మహేష్‌బాబు, నమ్రత దంపతులను బండ్ల గణేష్ కుటుంబ సభ్యులతో కలిసి గురువారం వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహేష్‌బాబు, నమ్రత దంపతులతో బండ్ల గణేష్ కాసేపు ముచ్చటించి, తన కుమార్తె జనని వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరారు.బండ్ల గణేష్, కవిత దంపతుల కుమార్తె జనని వివాహం చిలుకూరి నీలిమ కృష్ణ,చిలుకూరి శ్రీనివాస్ (విశాఖపట్నం) దంపతుల కుమారుడు సూర్య తేజతో జరగనుంది.ఈ వివాహ వేడుక ఆదివారం, ఆగస్టు16, 2026న ఉదయం 11:58 గంటలకు హైదరాబాద్‌లోని జేఆర్‌సీ కన్వెన్షన్, విస్పర్ వ్యాలీ, ఫిల్మ్‌నగర్, జూబ్లీహిల్స్‌లో ఘనంగా నిర్వహించనున్నారు. ప్రముఖులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులను స్వయంగా కలిసి వివాహ వేడుకకు ఆహ్వానిస్తూ బండ్ల గణేష్ సందడి చేస్తున్నారు.

# మహిళా ఉద్యమకారులను మరిచిపోయారా సార్...

**బతుకమ్మలతో ఉద్యమానికి ఊపు తీసుకొచ్చాం..**

**ప్రతి ఆందోళనలో పాలుపంచుకున్నాం..**

**అమరవీరుల స్తూపం వద్ద మహిళా ప్రతినిధులు ఎక్కడ..?**

**మా పోరాటాలకు విలువ లేదా..**

**షాద్ నగర్ మహిళా ఉద్యమకారిణి అరుణ తదితరుల ప్రశ్న..**




**షాద్ నగర్,(ప్రజావినికిడి):** బతుకమ్మలతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశాం.. ప్రతి ఉద్యమంలోనూ పాలుపంచుకున్నాం.. ప్రాణాలకు తెగించి ఉద్యమంలో పోరాడాం.. కానీ మా ఉద్యమానికి విలువ ఎక్కడిది..? అమరవీరుల స్తూపం ప్రారంభోత్సవంలో మాకు కనీస ఆహ్వానం ఎక్కడ..? అంటూ ప్రభుత్వ ఉపాధ్యాయురాలు, మహిళా ఉద్యమకారిణి అరుణ,ఇతర మహిళ ఉద్యమకారులు ప్రశ్నించారు. ఇటీవల ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం ఏర్పాటు కార్యక్రమంలో తమకు కనీస ఆహ్వానం లేకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమం ప్రారంభమైనప్పటి నుంచి సకలజనుల సమ్మె, బతుకమ్మలు, వంటి,వార్పు, రైల్ రోకో లాంటి అన్ని కార్యక్రమాలలో తాము పాలు పంచుకున్నామని గుర్తు చేశారు. ప్రతి పోరాటంలో తమ భాగస్వామ్యాన్ని సమానంగా అందించినప్పటికీ సన్మానాలు, సత్కారాల విషయంలో మాత్రం తమను వెనక్కి నెట్టి పురుషులు మాత్రమే తెరమీద కనిపిస్తున్నారని ఆరోపించారు. గతంలో కూడా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉద్యమకారులకు చేసిన సన్మాన కార్యక్రమాలలో తమను విస్మరించారని పేర్కొన్నారు. బతుకమ్మలు తల మీద ఎత్తుకొని కిలోమీటర్ల కొద్దీ విసుగు లేకుండా తాము ప్రయాణం చేస్తూ ఉద్యమించామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తమ ఉద్యమానికి ఎందుకు విలువ ఇవ్వడం లేదో ప్రస్తుతం ఉద్యమకారులుగా చెప్పుకుంటున్న నాయకులు సమాధానం ఇవ్వాలని ప్రశ్నించారు. ఉద్యమంలో ఉన్నవాళ్లను వెనక్కి నెట్టి లేనివాళ్లు ఉద్యమకారులుగా రాజ్యమేలడం సరికాదని హితవు పలికారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ వివక్షను గుర్తించి భవిష్యత్తులోనైనా మహిళా ఉద్యమకారులకు తగిన గుర్తింపును ఇవ్వాలని వారు కోరారు.ఉద్యమ నాయకురాలు అరుణతో పాటు, ఆనాటి మహిళా ఉద్యమకారులు అంజమ్మ, అనురాధ, కే.జానకి,పుష్ప, నీరజ,రత్న, భ్రమరాంబ, అనురాధ, సర్వమంగళ, అరుంధతి, శ్యామల, ఊర్మిళ,శ్రీదేవి, శశికళ,రజిత, అపర్ణ, అన్నపూర్ణ, జానకి,శశికళ, రాఖి,రాధికమ్మ ఈ ప్రకటన చేసిన వారిలో ఉన్నారు.

## రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ నాయకుల అరెస్టులు..

### విద్యార్థులపై లాఠీచార్జ్‌కు నిరసనగా కేశంపేటలో కాంగ్రెస్ పార్టీ ధర్నా..




**కేశంపేట,(ప్రజావినికిడి):** కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అణచివేసే విధంగా వ్యవహరిస్తూ, శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేతలను అరెస్టు చేయడాన్ని, విద్యార్థులపై అమానుషంగా లాఠీచార్జ్ చేయడాన్ని నిరసిస్తూ గురువారం రోజు కేశంపేట మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్ ఆధ్వర్యంలో, మాజీ జెడ్పీటీసీ శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి,మండల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, కార్యకర్తల సమక్షంలో కేశంపేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన (చీజుజు) పేపర్ లీక్ ఘటనపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. తమ హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం,వారికి మద్దతుగా నిలిచిన రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కేంద్ర ప్రభుత్వానికి ఈ క్రింది డిమాండ్లు చేసింది..కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలి.(చీజుజు) పేపర్ లీక్ ఘటనపై స్వతంత్ర సంస్థతో సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలి.విద్యార్థులపై లాఠీచార్జ్‌కు ఆదేశించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి.రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ నాయకులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి.విద్యార్థుల భవిష్యత్తును రక్షించేలా పారదర్శకమైన పరీక్షా విధానాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలి.ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు, విద్యార్థుల హక్కులను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని నాయకులు స్పష్టం చేశారు.

## పాన్ షాపులో గంజాయి అమ్మకాలు..

### 500 గ్రాముల గంజాయి ప్యాకెట్ల లభ్యం..



**నాంపల్లి,(ప్రజా వినికిడి):** మీటా పాన్.. సాదా పాన్, కలకత్తా పత్తేకా పాన్,జర్దా పాన్ ఇలాంటి పాన్ల కోసం పాన్ ప్రియులు పాన్ షాప్‌కు పరుగులు పెడుతారు. ఇంకొందరు నిషేదించిన సిగరెట్లు, గుట్కా పాన్ మాసాల కోసం వెళ్లె వాళ్లను చూస్తాం. కాని షాపులో గంజాయి ప్యాకెట్ల అమ్మకాలు జరుపుతున్న ఘటనను ఎస్టీఎఫ్ డీ టీం సీఐ నాగరాజు సిబ్బంది చూసి విస్తూ పోయారు. ఈ సమాచారం అందుకున్న ఎస్టీఎఫ్ ఎక్సైజ్ ఎస్టీఎప్ టీమ్ చందానాయక్ నగర్ మాదాపూర్ రోడ్డులో సోహల్ పాన్ షాపులో దాడి చేసి గంజాయి 500 గ్రాముల ప్యాకెట్లను పట్టుకున్నారు.గంజాయిని దిగుమతి చేసుకోవడం.. లేదంటే గంజాయి 10 గ్రాముల ప్యాకెట్లను రూ.300 చొప్పున కొనుగోలు చేసి రూ.500 చొప్పున అమ్మకాలు జరుపుతు సొమ్ము చేసుకుంటున్నట్లు సీఐ నాగరాజు తెలిపారు. గంజాయి ప్యాకెట్లను పాన్ షాపులో అమ్మకాలు జరుపుతున్న మాలిక్ ఆస్లామ్ టామ్ బోలీ అనే వ్యక్తి అరెస్టు మాదాపూర్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు.

## ఏజెన్సీలో పిసా గ్రామ సభలకు ప్రాధాన్యత ఇవ్వాలి

**జిఎస్పి మండల అధ్యక్షుడు పద్దం సుధాకర్.. -పీసా గ్రామ సభల ద్వారానే ఆదివాసీ గ్రామాల అభివృద్ధి..**



**వాజేడు,జులై 24,(ప్రజావినికిడి):** షెడ్యూల్ ప్రాంతాల్లో గ్రామసభల సాధికారత ఆదివాసి హక్కుల పరిరక్షణకు పిసా చట్టం రాజ్యాంగబద్ధమైన కవచమని గోండ్వానా సంక్షేమ పరిషత్ వాజేడు మండల అధ్యక్షుడు పద్దం సుధాకర్ అన్నారు.

గురువారం వాజేడు మండలం గుమ్మడిదొడ్డి గ్రామాల్లో ఆదివాసీ యువతతో పద్దం సుధాకర్ సమావేశమై మాట్లాడుతూ.షెడ్యూల్డ్ ప్రాంతాల్లోని గిరిజనులకు స్వయం పాలనను అందించడానికి, గ్రామసభలకు విశేష అధికారాలను కల్పించడానికి భారత ప్రభుత్వం 1996లో చేసిన పీసా చట్టం ఆదివాసీ జీవనానికి తోడ్పడుతుందని అన్నారు.

ఆదివాసి గ్రామాల అభివృద్ధి పనుల గుర్తింపు,లబ్దిదారుల ఎంపికలో పిసా గ్రామసభదే తుది నిర్ణయం చేయాలన్నారు.ఆదివాసీ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడటంలో 1/70,పిసా చట్టాలను కఠినంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఏజెన్సీలో గ్రామాల్లో అభివృద్ధి కోసం భూసేకరణకు పిసా గ్రామసభ అనుమతి తప్పని సరిగా ఉండాలన్నారు.గ్రామ పంచాయతీలలో పీసా చట్టం-1996 నిబంధనల మేరకు గ్రామసభలను పునరుద్ధరించి, వాటిని క్రమం తప్పకుండా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కోరారు.పీసా చట్టం ప్రకారం గ్రామసభ స్థానిక స్వపరిపాలనకు అత్యంత కీలకమైన వ్యవస్థ.గ్రామ అభివృద్ధి,సహజ వనరుల పరిరక్షణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గ్రామస్థాయి సమస్యల పరిష్కారం, గ్రామ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన వంటి అంశాలలో గ్రామసభ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.ప్రతి గ్రామపంచాయతీలో పిసా గ్రామసభలను పునరుద్ధరించి, ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకంగా నిర్వహించాలి. అన్నారు. గ్రామసభల ద్వారా గ్రామ ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం వల్ల గ్రామ పాలన మరింత బలోపేతం అవుతుందని అన్నారు.గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పీసా చట్టం స్ఫూర్తికి అనుగుణంగా గ్రామసభలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కారం రాజబాబు,అరుణ్ కుమార్,రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మూడు రోజులకు తాత్కాలిక రోడ్డు




**వాజేడు,జులై 24,(ప్రజావినికిడి):** చీకుపల్లి, పెద్దగొల్లగూడెం, గ్రామాల మద్య ఉన్న ఇసుక వాగు పై నూతన బ్రిడ్జి నిర్మాణం జరుగుతున్న విషయం తెలిసిందే గత మూడు రోజుల క్రితం తాత్కాలిక రోడ్డు వర్షాల వల్ల కొట్టుకుపోయింది అప్పటినుండి గురువారం సాయంత్రం వరకు రాకపోకలు నిలిచిపోయాయి ప్రయాణికుల కష్టాలు వాహనదారుల పడిగాపులు గురువారం సాయంత్రంతో తెర పడింది తాత్కాలిక రోడ్డు గురువారం సాయంత్రం ఐదు గంటలకు రెడీ కావడంతో ప్రయాణికులు, రాకపోకలు సాగిస్తున్నారు, అంతే కాదు గత మూడు రోజులుగా రెండువైపులా ఉన్న కార్లు లారీలు,ఆటోలు, బస్సులు,లైన్ కట్టి ఎవరి మార్గంలో వారు వెళ్ళిపోయారు

## గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ కార్యక్రమం





**వాజేడు,జులై 23, (ప్రజావినికిడి):** వాజేడు మండలంలోని 8,గ్రామ పంచాయతీలకు వాజేడు రైతు వేదిక యందు చీకుపల్లి, గుమ్మడిదొడ్డి, దూలపురశీ, కొంగాల, మురుమూరు, ఎడ్జర్లపల్లి, పూసూరు, నాగారం, సంబంధించిన వార్డు సభ్యులు, ఎంపీడబ్ల్యూ సిబ్బందికి గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి డివిజనల్ పంచాయతీ అధికారి జాల శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతు మూడు సంవత్సరాల అభివృద్ధి ప్రణాళికలతో పాటు విలేజ్ ప్రొఫైల్ తయారు చేయుట అదేవిధంగా ఎస్బిఎం రూల్స్ 2026 పై సుప్రీంకోర్టు గైడ్లెన్స్ ప్రకారం ఇంటి వద్దనే నాలుగు రకాల చెత్తను వేరు చేసే కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి రైతుకు పంటకుంట,ప్రతి ఊరికి ఊట కుంట కార్యక్రమం పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ఎనిమిది పంచాయతీ వార్డు సభ్యులు పలువురు అధికారులు హాజరయ్యారు.

# సికింద్రాబాద్ లో కల్తీ పన్నీరు కలకలం..

**జర్నలిస్టుల సమాచారంతో రంగంలోకి దిగిన ఎస్ఓటీ పోలీసులు..**

**సికింద్రాబాద్ పరిసరాలలో జోరుగా సాగుతున్న కల్తీ దందా..**

**- పేరు,తయారీ వివరాలు లేని పన్నీరు స్వాధీనం..**

**తప్పుడు తేదీలతో పాత సరుకును కొత్తదిగా విక్రయిస్తున్నారనే ఆరోపణలు..**

**వినియోగదారులను మోసం చేస్తున్న వ్యాపారులపై పోలీసుల చర్యలు ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న వ్యాపారులు..**

**నగరంలో ఉన్న సంతోష్ దాబాలకు విక్రయిస్తున్నట్లు సమాచారం..**

**కల్తీ ఆహార పదార్థాలపై కఠిన చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు..**

**ఆహార భద్రతా అధికారుల తనిఖీలు మరింత ముమ్మరం చేయాలనే డిమాండ్..**






**సికింద్రాబాద్, (ప్రజావినికిడి):** ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న కల్తీ పన్నీరు వ్యాపారం అడ్డాలపై జర్నలిస్టుల సమాచారంతో ఎస్ఓటీ పోలీసులు కొరడా ఝుళిపించారు. పికెట్ ప్రాంతంలో అక్రమంగా నిల్వ ఉంచిన అనుమానాస్పద పన్నీరు నిల్వలపై జర్నలిస్టుల నుంచి అందిన సమాచారంతో ఎస్ఓటీ పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ప్యాకెట్లపై తయారీదారులతోపాటు పూర్తిస్థాయిలో వివరాలు లేకుండా నిల్వ ఉంచిన పన్నీరు, అనుమానాస్పద లేబుళ్లు, తప్పుడు తేదీలతో విక్రయిస్తున్న సరుకును పోలీసులు గుర్తించినట్లు సమాచారం. చాలా వరకు ఎక్స్పైరీ అయిన ఆహార పదార్థాలను హోటళ్ల,దాబాల నిర్వాహకులు తక్కువ రేటుకు కొనుగోలు చేసి వినియోగదారుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.

ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించాల్సిన వ్యాపారులు నిబంధనలను తుంగలో తొక్కి, ఆరోగ్య ప్రమాణాలను పట్టించుకోకుండా పన్నీరు విక్రయిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా తయారీ తేదీ, గడువు తేదీ, తయారీదారు వివరాలు,బ్యాచ్ నంబర్ వంటి కీలక సమాచారం లేకుండానే పన్నీరు నిల్వ ఉంచినట్లు అధికారులు గుర్తించినట్లు తెలిపారు.





### తప్పుడు తేదీలతో మోసం.?

పన్నీరు ప్యాకెట్లపై తప్పుడు తేదీలు ముద్రించి,పాత సరుకును కొత్తదిగా చూపిస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నారనే ఆరోపణలు దాడుల సందర్భంగా వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. అదే కాకుండా ఈ నకిలీ పన్నీర్, చీజ్ ను నగరంలో ఉన్న సంతోష్ వెజిటేబుల్ దాబాలలో విక్రయిస్తున్నట్లు సమాచారం. తక్కువ రేటుకు వస్తుందని సంతోష్ దాబాలలో కొనుగోలు చేసి వినియోగదారుల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే కాకుండా గడువు ముగిసిన లేదా నాణ్యతపై అనుమానం ఉన్న పన్నీరును కొత్త తేదీలతో మార్కెట్‌లోకి పంపుతున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### జర్నలిస్టుల సమాచారంతో కదిలిన పోలీసులు

ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్న పన్నీరు వ్యాపారంపై జర్నలిస్టులు అందించిన సమాచారాన్ని సీరియస్‌గా తీసుకున్న ఎస్ఓటీ పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. పికెట్ ప్రాంతంలోని పన్నీరు వ్యాపార కేంద్రంపై దాడులు నిర్వహించి, అక్కడ నిల్వ ఉన్న సరుకును క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీల్లో పేరు, తయారీ వివరాలు లేని పన్నీరు,చీజ్ ను గుర్తించడంతో పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

### ప్రజల ఆరోగ్యంతో వ్యాపారం

పాల ఉత్పత్తులు, ముఖ్యంగా పన్నీరు,నేరుగా ప్రజల ఆహారంలో భాగమవుతున్నాయి. అయితే కొందరు వ్యాపారులు లాభాల కోసం నాణ్యతా ప్రమాణాలను గాలికి వదిలేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. నిల్వ విధానం, ఉత్పత్తి తేదీ, గడువు తేదీ వంటి అంశాలను పట్టించుకోకుండా సరుకును విక్రయించడం వల్ల ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు

# వివాహ వేడుకకు ప్రముఖులను ఆహ్వానించిన బండ్ల గణేష్

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, జర్నలిస్టు కేపీలకు ఆహ్వాన పత్రిక అందజేత**







**షాద్ నగర్,(ప్రజావినికిడి):** టాలివుడ్ ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేష్,కవిత దంపతుల కుమార్తె జనని వివాహం చిలుకూరి నీలిమ కృష్ణ,చిలుకూరి శ్రీనివాస్ (విశాఖపట్నం) దంపతుల కుమారుడు సూర్య తేజతో జరగనున్న సందర్భంగా వివాహ ఆహ్వాన పత్రికలను ప్రముఖులకు అందజేస్తూ వివాహ వేడుకకు ఆహ్వానిస్తున్నారుఈ క్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నేత వై. అంజయ్య యాదవ్ తదితరులను బండ్ల గణేష్ మర్యాదపూర్వకంగా కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేసి, వివాహ మహోత్సవానికి హాజరై వధూవరులను ఆశీర్వదించాలని ఆహ్వానించారు. అదే విధంగా షాద్‌నగర్ సీనియర్ జర్నలిస్ట్ ఎండి ఖాజాపాషా (కేపీ)ని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి వివాహ పత్రికను అందజేశారు. వివాహ వేడుక ఆదివారం, ఆగస్టు 16, 2026న ఉదయం 11:58 గంటలకు హైదరాబాద్‌లోని జేఆర్సీ కన్వెన్షన్, విస్పర్ వ్యాలీ, ఫిల్మ్‌నగర్, జూబ్లీహిల్స్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులను బండ్ల గణేష్ వివాహ వేడుకకు ఆహ్వానిస్తున్నారు

# శిథిలావస్థకు చేరిన కిషన్‌నగర్ ప్రభుత్వ పాఠశాల భవనం

**నూతన భవనం నిర్మించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు గ్రామ పెద్దల విజ్ఞప్తి**





**షాద్ నగర్,(ప్రజావినికిడి):** కిషన్‌నగర్ గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనం శిథిలావస్థకు చేరిందని, ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితుల్లో విద్యార్థులు భయాందోళనల మధ్య చదువులు కొనసాగిస్తున్నారని గ్రామ పెద్దలు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల భవనం దుస్థితిపై తక్షణమే స్పందించి నూతన భవనం నిర్మించాలని కోరుతూ పెద్ద ఎత్తున గ్రామస్తులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకుని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను ప్రత్యేకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. "ఏ దయ మీ దయ మా మీద లేదు.. ఇంత నిర్లక్ష్యమా? ఇది మీకు తగదు" అంటూ పాఠశాల దుస్థితిపై ఆవేదన వ్యక్తం చేశారు. శిథిలమైన భవనంలో విద్యార్థులు ప్రతిరోజూ బిక్కుబిక్కుమంటూ చదువుకోవాల్సి వస్తోందని తెలిపారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఎలాగైనా నూతన పాఠశాల భవనాన్ని నిర్మించాలని ఎమ్మెల్యేను కోరారు. గత గ్రామపంచాయతీ పాలకుల హయాంలో పాఠశాల మరమ్మతుల కోసం గత ప్రభుత్వం రూ.49 లక్షలు మంజూరు చేసినప్పటికీ, పనులు చేపట్టకుండా ఆ నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్స్‌ను తిరిగి పంపించారని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పటికైనా పాఠశాల భవన నిర్మాణం లేదా మరమ్మతులకు చర్యలు తీసుకుని విద్యార్థులకు భద్రమైన వాతావరణం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామస్తుల వినతిని స్వీకరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పందిస్తూ.. పాఠశాల భవనం సమస్యను ప్రభుత్వం దృష్టికి తప్పకుండా తీసుకెళ్లి, విద్యార్థులకు న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్ల నర్సమ్మ నరసింహులు, ఉప సర్పంచ్ ముక్కుపోగుల ప్రకాష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కట్ట వెంకటేష్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు ఇన్‌చార్జి శ్రీనివాస్,మిద్దెల మల్లారెడ్డి, చిలకమర్రి రాములమ్మ, చించేటి శ్రీనివాస్ గౌడ్,వడ్ల కాశీనాథ్, హరిశంకర్ యాదవ్,దాసరి యాదగిరి, మిద్దెల విక్రమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డెల్ఫీ టీవీఎస్ టెక్నాలజీస్ నూతన ఆవిష్కరణ

**షోరూం ఘనంగా ప్రారంభోత్సవం**





**ఎల్బీనగర్,జూలై 22 (ప్రజా వినికిడి):** మేస్సర్స్ ఎక్సలెంట్ డీజిల్ ఇంజినీరింగ్ అధీకృత సెల్స్, సర్వీస్ డీలర్ ఎం ఎఫ్ ఐ,సి ఆర్ డయాగ్నోసిస్ సపోర్ట్ మరియు సి ఆర్ పంప్ మరియు ఇంజెక్టర్ సర్వీస్ బీఎస్4,బీఎస్6 సౌకర్యం తో అధునాతన షోరూం ను టాటా మోటార్స్ లిమిటెడ్ ఎస్ ఎస్ ఎం
అరుణ్ గంగాధరన్, జేసిబి ఇండియా లిమిటెడ్ టి ఎస్ ఎం.నరేష్ బాబు జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టెస్ట్ బెంచ్ డి టి వి ఎస్ మేక్ ను డెల్ఫి టివిఎస్ టెక్నాలజీస్ లిమిటెడ్ మార్కెటింగ్ విపి సుమిత్ జునేజా ప్రారంభించారు. మొదటి అమ్మకం గోపాల్ మాలు ఇవిపి పార్ట్ టి ఎస్ ఎస్,ప్లై (మాస్ డివిజన్) ను లింగోజిగూడ అపెక్స్ హాస్పిటల్ ఎదురుగా ప్రారంభించడం జరిగిందనీ షేక్ మునీర్ అలీ తెలియజేశారు. ఈ సందర్భంగా షోరూం ప్రత్యేకత లను, ప్రారంభోత్సవ విదేశాలను వివరించడం జరిగింది.

# వాసం కృష్ణయ్య మరణం పార్టీ కి తీరని లోటు



**వాజేడు,జులై 24,(ప్రజావినికిడి):**
బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వాసం కృష్ణయ్య,మరణం పార్టీకి తీరని లోటని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెనుమల్ల రామకృష్ణారెడ్డి, వాపోయారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి మరణించిన వాసం కృష్ణయ్య,మరణం పట్ల గురువారం వారి కుటుంబాన్ని కలిసి పార్టీ తరఫున వారికి సంతాపాన్ని తెలియజేశారు, కుటుంబానికి మనోధైర్యం నింపుతూ పార్టీ ఎప్పుడు మీకు అండగా ఉంటుందని మీ ప్రతి కష్టంలోనూ పార్టీ మీకు అండగా ఉంటుందని వారికి ధైర్యాన్ని చెప్పారు. అనంతరం వారికి 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు కార్యక్రమంలోబిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు మడిగ తిరుపతి యాదవ్,మాజీ ఎంపీటీసీ సభ్యులు గొంది రమణరావు, మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ నిజాముద్దీన్,ఎస్సీ సెల్ నాయకులు చెన్నం సాంబశివరావు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పెనుమల్లు. వెంకటరెడ్డి, యూత్ నాయకులు గౌరబోయిన శ్రీకాంత్,భువనగిరి సాయి, వేములవాడ వేణు,గాజం మహేష్ చెడంపల్లి శ్రీకాంత్,పోలిశెట్టి రాజబాబు,బొడ్డు లక్ష్మణ్,సెగ్గంప్రశాంత్,బుజ్జి బాబురాజు, దేవులపల్లి హరిబాబు సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

# గానుగాపూర్ శ్రీ దత్తాత్రేయ స్వామి దర్శనానికి ప్రత్యేక బస్సు సర్వీస్

**షాద్‌నగర్ డిపో నుంచి జూలై 29న ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ సర్వీస్**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) షాద్‌నగర్ డిపో నుంచి గానుగాపూర్ శ్రీ దత్తాత్రేయ స్వామి దర్శనానికి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీస్‌ను ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ తెలిపారు. ఈ ప్రత్యేక యాత్ర జూలై 29, 2026న మధ్యాహ్నం 2 గంటలకు షాద్‌నగర్ డిపో నుంచి బయలుదేరి, మరుసటి రోజు ఉదయం 5 గంటలకు గానుగాపూర్ నుంచి తిరుగు ప్రయాణం ప్రారంభించి షాద్‌నగర్ చేరుకునే విధంగా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ యాత్రకు ఒక్కొక్కరికి రూ.700 టికెట్ ధరగా నిర్ణయించినట్లు తెలిపారు. అయితే యాత్రలో పాల్గొనే భక్తులు వసతి, ఫలహారం, భోజన ఖర్చులను ఎవరి వారు స్వయంగా భరించుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. టికెట్ బుకింగ్ మరియు ఇతర వివరాల కోసం 9959226287, 9182645281, 9440838985, 9491166785 నంబర్లను సంప్రదించాలని షాద్‌నగర్ డిపో మేనేజర్ సూచించారు.

## శిథిలావస్థకు చేరిన కిషన్‌నగర్ ప్రభుత్వ పాఠశాల భవనం

**నూతన భవనం నిర్మించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు గ్రామస్తుల విజ్ఞప్తి**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):** రంగారెడ్డి జిల్లా ఫారుక్ నగర్ మండలం కిషన్‌నగర్ గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనం శిథిలావస్థకు చేరిందని, ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితుల్లో విద్యార్థులు భయాందోళనల మధ్యచదువులుకొనసాగిస్తున్నారని గ్రామ పెద్దలు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల భవనం దుస్థితిపై తక్షణమే స్పందించి నూతన భవనం నిర్మించాలని కోరుతూ పెద్ద ఎత్తున గ్రామస్తులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకుని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను ప్రత్యేకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. పాఠశాల దుస్థితిపై గతంలో వివిధ పత్రికలలో ప్రచురితమైన సంగతి విధితమే., అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. శిథిలమైన భవనంలో విద్యార్థులు ప్రతిరోజూ బిక్కుబిక్కుమంటూ చదువుకోవాల్సి వస్తోందని తెలిపారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఎలాగైనా నూతన పాఠశాల భవనాన్ని నిర్మించాలని ఎమ్మెల్యేను కోరారు. గత గ్రామపంచాయతీ పాలకుల హయాంలో పాఠశాల మరమ్మతుల కోసం గత ప్రభుత్వం రూ.49 లక్షలు మంజూరు చేసినప్పటికీ, పనులు చేపట్టకుండా ఆ నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్స్‌ను తిరిగి పంపించారని గ్రామస్తులు ఎమ్మెల్యేదృష్టికితీసుకువచ్చారు. ఇప్పటికైనా పాఠశాల భవన నిర్మాణం లేదా మరమ్మతులకు చర్యలు తీసుకుని విద్యార్థులకు భద్రతాపరమైన వాతావరణం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామస్తుల వినతిని స్వీకరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పందిస్తూ.. పాఠశాల భవనం సమస్యను ప్రభుత్వం దృష్టికి తప్పకుండా తీసుకెళ్లి, విద్యార్థులకు న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్ల నర్సమ్మ నరసింహులు,ఉప సర్పంచ్ ముక్కుపోగుల ప్రకాష్ గౌడ్,మాజీ ఎంపీటీసీ కట్ట వెంకటేష్ గౌడ్,ప్రధానోపాధ్యాయులు ఇన్‌చార్జి శ్రీనివాస్,మిద్దెల మల్లారెడ్డి, చిలకమర్రి రాములమ్మ,చించేటి శ్రీనివాస్ గౌడ్,వడ్ల కాశీనాథ్, హరిశంకర్ యాదవ్,దాసరియాదగిరి,మిద్దెల విక్రమ్ రెడ్డి,తదితరులుపాల్గొన్నారు.

## చిన్న పిల్లల డైపర్ల లికేజి లేదు కానీ
# నీట్ పేపర్ ఎలా లీక్ అయింది

**ఢిల్లీ లో విద్యార్థులపైన లాఠీలల్లో అనుప మొలలు పెట్టి దాడి చేస్తారా...**

**భేటీ పడవో భేటీ బచావో ఇదేనా.... ఆడపిల్లల బట్టలు చింపి కొడుతారా...**

**విద్య మీద అవగహహన లేనోళ్ళు మోడీ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలె.**

**శ్రీను నాయక్ ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు.**




**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
మొన్న ఢిల్లీ లో జంతర్ మంతర్ దగ్గర శాంతియుత మార్గం లో విద్యార్థుల నీరసనను పోలీసులు చొరబడి అదేవిధంగా సివిల్ డ్రెస్ లో ఉన్నటువంటి ఆర్ఎస్ఎస్ బిజెపి గుండాలు నాటిలతో ఇనుప చెవులు పెట్టిన కర్రలతో రాళ్లతో దాడి చేయడానికి ఆ రక్తం ఏరులై పారేచడాన్ని ఆదివాసి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులుగా ఖండించారు.ఈ దేశంలో బేటీ బచావో బేటి పడావో అనేటువంటి మోడీ విద్యార్థులకు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో విఫలమైందని ఆయన అన్నారు అదేవిధంగా పెరుగుతున్న సాంకేతిక పరిణామం భాగంగా చిన్నపిల్లల డైపర్ లో లీకేజీ కావడం లేదు కానీ నీటి పేపర్ ఎలా లీక్ అయిందని ప్రశ్నించారు. అక్షరమైనటువంటి నరేంద్ర మోడీ ధర్మేంద్ర ప్రధాన్ గుండాయిజాన్ని పెంచి పోషిస్తున్నటువంటి పోలీసుల బస్సులో గుండాలతో సేవించి పోలీసులను వారిపై మోహరించి ఈ దేశ భావిభారత పౌరులు అయినటువంటి విద్యార్థిని విద్యార్థులపై తీవ్రమైన దాడి చేయడానికి ఖండిస్తూ అమీషా మోడీ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా ఈ దేశంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్నటువంటి అరాచకాల్ని తెలియజేశారు దళితుల పైన దాడి.ముస్లిం ల పైన దాడి. ఆదివాసీ ల పైన దాడి.మహిళలపైన దాడి. మైనార్ల పైన దాడి.ముసలోళ్ల మీద దాడి. విద్యార్థులమీద దాడి..ఉద్యోగుల మీద దాడి.. పత్రిక మీద దాడి..ప్రతి పక్షం మీద దాడి.. పల్లెల మీద దాడి..ప్రకృతి మీద దాడి.... బ్యాంకు ను దొచ్చిన్రు గుడులను దోచిర్రు.. గుడి సొమ్ములను దోచిరి..అడవులను దోచిరి అడవి సంపదను దోచిరి..వద్దు రా నాయన ఈ బీజేపీ...విద్యార్థులపైన దాడిని ఖండిస్తూ సకల సమాజం మేలుకో..మోడీ అమిత్ షా దర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలె..అని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ కుటిల రాజకీయాలకు
# కాలం చెల్లింది

**దేశ విచ్ఛిన్న శక్తుల ఆటలు సాగవు**

**షాద్ నగర్ బీజేపీ నేత చెట్ల వెంకటేష్**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
దేశంలో యువతను తప్పుదారి పట్టిస్తూ రాజకీయ అస్థిరత సృష్టించేందుకు కొన్ని రాజకీయ పార్టీలు,దేశ విచ్ఛిన్న శక్తులు ప్రయత్నిస్తున్నాయని బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు చెట్ల వెంకటేష్ ఆరోపించారు. దేశ రాజ్యాంగ వ్యవస్థను, సార్వభౌమాధికారాన్ని కాపాడేందుకు దేశ యువత ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు.ఇటీవల ఢిల్లీలో జరిగిన పరిణామాలపై స్పందించిన చెట్ల వెంకటేష్ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంటూ..నీట్ పరీక్షకు సంబంధించిన సమస్యపై ప్రారంభమైన నిరసన కార్యక్రమాలు పక్కదారి పట్టి ఇతర అంశాల వైపు మళ్లాయని ఆరోపించారు. నిరసనల్లో కొన్ని వివాదాస్పద నినాదాలు, వ్యాఖ్యలు ఎందుకు వచ్చాయో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పార్లమెంటు ముట్టడికి ప్రయత్నించిన ఘటనపై కూడా ఆయన పలు ప్రశ్నలు లేవనెత్తారు. యువతను అడ్డుపెట్టుకుని కొందరు స్వార్థపూరిత రాజకీయ ప్రయోజనాల కోసం ఉద్యమాలను పక్కదారి పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు. దేశంలో శాంతిభద్రతలకు భంగం కలిగించేలా, రాజకీయ అస్థిరత సృష్టించే ప్రయత్నాలను ప్రజలు, యువత తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.
దేశ రాజధానిలో జరిగిన నిరసన కార్యక్రమాలకు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన కార్యకర్తలు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరైనట్లు ఆయన పేర్కొన్నారు. అయితే నిజమైన విద్యార్థుల సమస్యలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం సరికాదని అన్నారు. దేశంలో రాజకీయ అస్థిరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై దేశ ప్రజలకు విశ్వాసం ఉందని,అందుకే ప్రజలు బీజేపీ, ఎన్డీఏ కూటమికి మరోసారి మద్దతు ఇచ్చారని చెట్ల వెంకటేష్ పేర్కొన్నారు. దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నించే శక్తుల ఆటలు త్వరలోనే ముగుస్తాయని అన్నారు.కాంగ్రెస్ పార్టీ తన ఉనికిని కోల్పోతోందని, కమ్యూనిస్టు పార్టీలు బలహీనపడుతున్నాయని ఆయన విమర్శించారు. దేశ సార్వభౌమాధికారాన్ని, రాజ్యాంగాన్ని కాపాడేందుకు దేశ ప్రజలంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశ వ్యతిరేక, విచ్ఛిన్న శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెట్ల వెంకటేష్ సూచించారు.జై భారత్..జై హింద్ అని ఆయన పేర్కొన్నారు.

# డిజిపి కార్యాలయంలో కానిస్టేబుల్ ఆత్మహత్య

**సర్వీస్ తుపాకీతో కాల్చుకున్నట్లు గుర్తింపు**

**సూసైడ్ నోట్ ఆధారంగా పోలీసుల దర్యాప్తు**

**హైదరాబాద్,జూలై23(ప్రజావినికిడి):**
నగరంలో కానిస్టేబుల్ ఆత్మహత్య తీవ్ర కలకలం రేపుతోంది. తెలంగాణ రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో కానిస్టేబుల్ స్వామి తన సర్వీస్ తుపాకీతో కాల్చుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. గురువారం తెల్లవారుజామున 5:30 గంటల ప్రాంతంలో వాష్‌రూమ్‌లో స్వామి ఆత్మహత్య చేసుకున్నారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. స్వామి గ్రేహౌండ్స్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఘటనా స్థలిలో కానిస్టేబుల్ రాసిన సూసైడ్ నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 'ఏదైనా తప్పు చేసి ఉంటే నేను మాత్రమే చేశాను. నా భార్య, పిల్లలు ఏ తప్పు చేయలేదు. నా భార్య, పిల్లల్ని ఏమీ అనొద్దు. వాళ్లు మంచివాళ్లు. నేను చనిపోయిన తర్వాత ఎవరైనా నా భార్యను పిల్లల్ని వేధించినా, హింసించినా దెయ్యమై వదిలిపెట్టను. ఎందుకంటే వాళ్లు అంటే నాకు చాలా ఇష్టం. అమ్మని, అక్కని జాగ్రత్తగా చూసుకో' అంటూ కొడుకుకు సూచిస్తూ డైరీలో స్వామి సూసైడ్ నోట్ రాశారు. కానిస్టేబుల్ బలవన్మరణంపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. స్వామి ఆత్మహత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. కానిస్టేబుల్ మృతదేహాన్ని డీజీపీ కార్యాలయం నుంచి ఉస్మానియా మార్చురీకి తరలించారు. క్లూస్ టీం, ఫోరెన్సిక్ అధికారులు అక్కడకు చేరుకుని ఆధారాలను సేకరించే పనిలో ఉన్నారు. కానిస్టేబుల్ స్వామి రాసిన సూసైడ్ నోట్‌పై అధికారులు దర్యాప్తు చేపట్టారు. అయితే స్వామి సూసైడ్‌కు బెట్టింగ్ కారణమని ఉన్నతాధికారులు అనుమానిస్తున్నారు. విషయం తెలిసిన వెంటనే స్వామి కుటుంబసభ్యులు డీజీపీ కార్యాలయానికి చేరుకున్నారు. కానిస్టేబుల్ మృతితో భార్య, పిల్లలు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# బ్రెయిన్ స్ట్రోక్ కు గురైన గబ్బర్ సింగ్ రమేష్.. పరిస్థితి విషమం

**స్పందించిన పవర్ స్టార్ పవన్ కళ్యాణ్**

**చాలా బాధాకరం జర్నలిస్ట్ కేపీ**







**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
గబ్బర్ సింగ్ ఫేమ్ రమేష్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. రమేష్ బ్రెయిన్ స్ట్రోక్ కి గురయ్యారు. దీనితో కుటుంబ సభ్యులు అపోలో ఆసుపత్రికి తరలించారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఇప్పటికే స్పందించి ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడారు. అదేవిధంగా షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు ఖాజాపాష కేపీ తన మిత్రుడు రమేష్ తొందరగా కోవాలని ఆకాంక్షించారు. ఆ వివరాలు ఈ కథనంలో ఉన్నాయి.గబ్బర్ సింగ్ రమేష్ కి బ్రెయిన్ స్ట్రోక్
పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గబ్బర్ సింగ్ మూవీ తర్వాత అంత్యాక్షరి గ్యాంగ్ కి వరుసగా సినిమా అవకాశాలు వచ్చాయి. కామెడీ విలన్లుగా అనేక చిత్రాల్లో నటించారు. అంత్యాక్షరి గ్యాంగ్ లో రమేష్ కూడా ఒకరు. గబ్బర్ సింగ్ తర్వాత గబ్బర్ సింగ్ రమేష్ గా పాపులర్ అయ్యాడు. అతడి గురించి ఆందోళన కలిగించే వార్త ఇది.గబ్బర్ సింగ్ రమేష్ బ్రెయిన్ స్ట్రోక్ కి గురయ్యారు.

**అపోలో ఆసుపత్రిలో చికిత్స**
రమేష్ ఒక్కసారిగా అస్వస్థతకు గురి కావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. బ్రెయిన్ స్ట్రోక్ అని తేలడంతో అపోలో ఆసుపత్రిలో అత్యవసర చికిత్స కొనసాగుతోంది. ప్రస్తుతం రమేష్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని అపోలో వైద్యులు తెలిపారు.

**విషమంగా ఆరోగ్య పరిస్థితి**
ప్రస్తుతం రమేష్ కి ఐసీయూలో నిపుణులైన వైద్యులు చికిత్స అందిస్తున్నారు. న్యూరాలజీ విభాగానికి చెందిన వైద్యులు క్లోజ్ గా రమేష్ ఆరోగ్య పరిస్థితిని మానిటర్ చేస్తున్నారు. గబ్బర్ సింగ్ మూవీలో రమేష్, ఇతర గ్యాంగ్ చేసిన హంగామా అంతా ఇంతా కాదు.రమేష్ తన కామెడీ ఎక్స్ ప్రెషన్స్ తో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించాడు. పైగా సినిమా కూడా బ్లాక్ బస్టర్ కావడంతో అంత్యాక్షరి గ్యాంగ్ టాలీవుడ్ లో టాక్ ఆఫ్ ది టౌన్ అయ్యారు. రమేష్ త్వరగా కోలుకుని మన మధ్యకు రావాలని కోరుకుంటున్నాం.

# అక్షింతలతో అధికారం.. ప్రశ్నిస్తే అహంకారం..

**ఖబర్దార్ మోదీ.. ఖబర్దార్ బిజెపి..**

**విద్యార్థులకు అండగా మేముంటాం..**

**విద్యార్థులపై లాఠీచార్జి చేస్తారా..ఎంత దారుణం..**

**ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేదాకా వదిలేదేలే..**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**షాద్ నగర్ పట్టణ కూడలిలో విద్యార్థుల ధర్నాకు వీర్లపల్లి మద్దతు**









**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
దేవుడి అక్షింతలను ఇంటింటికి ఇచ్చి అధికారంలోకి వచ్చారు.. కానీ ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అహంకారాన్ని ప్రదర్శిస్తున్నారు.. ఇదొక్కటి దారుణం.. ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వమా.. మోదీ ఖబర్దార్.. బిజెపి ఖబర్దార్.. అంటూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హెచ్చరిక చేశారు.షాద్ నగర్ పట్టణ కూడలిలో నీట్ పేపర్ లీకేజీ పై విద్యార్థులు చేస్తున్న ఆందోళనకు ఆయన మద్దతు ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ కారణంగా 22 లక్షల మంది విద్యార్థుల జీవితాలు బలి అయ్యాయని, 22 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని, అయినా కేంద్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేకపోవడం దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు అండగా రాహుల్ గాంధీ పోరాటం చేస్తుంటే విద్యార్థులపై లాఠీలు విసరడమే కాకుండా, రాహుల్ గాంధీని కూడా గాయపరిచారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు అడుగుతున్న ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిందేనని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంపై పార్లమెంటులో చర్చించేందుకు రాహుల్ గాంధీ సిద్ధంగా ఉన్న ప్రభుత్వం ముందుకు రావడంలేదని అన్నారు. ఇప్పటిదాకా గాంధేయ మార్గంలోనే ఆందోళన చేశామని, ప్రభుత్వం దిగి రాకుంటే పార్లమెంటును ముట్టడించడానికి కూడా తాము సిద్ధమే అని అన్నారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేదాకా వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి మోదీ ఒక అసమర్థ ప్రభుత్వాన్ని నడుపుతున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఉన్న ఏ దేశంలో ప్రజాస్వామ్య విరుద్ధంగా ఇలా ప్రభుత్వాన్ని కొనసాగించడం దారుణమని అన్నారు. అందుకే ప్రభుత్వంతో విసిగి వేసారిన విద్యార్థులు ఆందోళనకు దిగారని,వారికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ముందుకు నడుస్తుందని, వారికి సమాధానం దొరకేదాకా తాము బాసటగా ఉంటామని వెల్లడించారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థులను లాఠీలతో కొట్టడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వాలలో తప్పులు జరిగినప్పుడు మంత్రులు రాజీనామా చేశారని, కేవలం రైలు ప్రమాదం జరిగినందుకే నైతిక బాధ్యత వహిస్తూ లాల్ బహదూర్ శాస్త్రి లాంటివాళ్ళు రాజీనామాలు చేశారని గుర్తు చేశారు. అలాంటిది విద్యార్థులకు ఇంత అన్యాయం జరుగుతున్న ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఇలా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేస్తే ప్రతిపక్షాలు చూస్తూ ఊరుకోమని, పోరాటమే మార్గంగా ముందుకు సాగుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బస్వవేశర్,పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం,గిరిజన ఆదివాసీ రాష్ట్ర కో ఆర్డినేటర్ రఘు నాయక్, చెంది తిరుపతి రెడ్డి,మహ్మద్ ఇబ్రహీం,వివిధ మండల పార్టీ అధ్యక్షుడు, ప్రతినిధులు,విద్యార్థులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్షాభావ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ
# పంటలపై రైతులకు అవగాహన

**ఫరూక్‌నగర్ మండలంలో వానాకాలం-2026 అత్యవసర పంట ప్రణాళికపై మండల స్థాయి సమావేశం**






**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
ప్రభుత్వ ఆదేశాల మేరకు వానాకాలం-2026 అత్యవసర (కాంటింజెన్సీ) పంట ప్రణాళికపై రైతులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, మండల,గ్రామ స్థాయి అధికారులకు అవగాహన కల్పించేందుకు గురువారం ఫరూక్‌నగర్ మండలంలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే రైతులు చేపట్టాల్సిన ప్రత్యామ్నాయ పంటల సాగు, తేమ సంరక్షణ చర్యలు, ఎరువుల యాజమాన్యం, పురుగులుతెగుళ్ల నివారణపై పలు సూచనలు చేశారు.31 జూలై నుంచి 15 ఆగస్టు 2026 వరకు వర్షపాతం తక్కువగా నమోదయ్యే పరిస్థితుల్లో రైతులు తక్కువ నీటి అవసరమున్న పంటలను ఎంచుకోవాలని సూచించారు. ఇంకా విత్తని భూముల్లో కనీసం 50-75 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైన తర్వాతే విత్తనాలు వేయాలని తెలిపారు.కంది, పెసర,మినుము, అలసంద,జొన్న, సజ్జ,కొర్ర,రాగి, నువ్వులు, ఆముదం వంటి స్వల్పకాలిక, తక్కువ నీటి అవసరమున్న పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మొక్కజొన్న పంటకు తేమ కొరత ఉంటే కొత్తగా విత్తడం నివారించాలని, ఇప్పటికే సాగులో ఉన్న పంటల్లో కలుపు నివారణ, తగిన తేమ ఉన్నప్పుడు మాత్రమే యూరియా పైపూత, మల్చింగ్ వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. ఫాల్ ఆర్మీవార్మ్ ఉధృతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు.నీటి లభ్యత ఉన్న ప్రాంతాల్లో మాత్రమే వరి సాగు చేపట్టాలని,నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో పప్పుధాన్యాలు, చిరుధాన్యాలను ప్రత్యామ్నాయంగా ఎంచుకోవాలని సూచించారు. పత్తి పంటలో గ్యాప్ ఫిల్లింగ్ పూర్తి చేయడంతో పాటు కలుపు నివారణ చేపట్టాలని, తెల్లదోమ, తామర పురుగు, జాసిడ్ వంటి పురుగుల ఉధృతిని పర్యవేక్షించాలని తెలిపారు.తేమ కొరత ఉన్న సమయంలో అధిక నత్రజని ఎరువులు వినియోగించరాదని సూచించారు. పప్పుధాన్యాల్లో విత్తన శుద్ధి చేసి విత్తడంతో పాటు రైజోబియం, పీఎస్‌బీ వంటి జీవ ఎరువులను వినియోగించాలని తెలిపారు. వర్షాభావ పరిస్థితుల్లో నేలలో తేమను సంరక్షించేందుకు అంతర దుక్కులు, కలుపు నివారణ, మల్చింగ్,ఫార్మ్ పాండ్లు,చెక్‌బండ్ల నిర్మాణం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. నేల పరీక్ష ఆధారంగా ఎరువులు వాడాలని,తేమ ఉన్నప్పుడు మాత్రమే యూరియా వేయాలని,జీవ మరియు సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచాలని తెలిపారు. పంటలను వారానికి కనీసం రెండుసార్లు పరిశీలిస్తూ,ఆర్థిక నష్టం స్థాయి దాటిన తర్వాతే పురుగుమందులు వినియోగించాలని సూచించారు.
ఆగస్టు 15 నాటికి వర్షాలు సాధారణ స్థాయికి రాకపోతే వరి,మొక్కజొన్న కొత్తగా సాగు చేయకుండా కంది,ఆముదం, సజ్జ, జొన్న,కొర్ర వంటి తక్కువ నీటి అవసరమున్న పంటలను ఎంచుకోవాలని తెలిపారు. పశు గ్రాసం కోసం ఫోడర్ జొన్న లేదా మల్టీకట్ పశుగ్రాస పంటలను సాగు చేయాలని సూచించారు. వర్షాలు మెరుగుపడితే స్వల్పకాలిక వరి రకాలు, స్వల్పకాలిక పప్పుధాన్యాలను సాగు చేసుకోవచ్చుని, పైపూత ఎరువులను తేమను బట్టి దశలవారీగా వేయాలని తెలిపారు. రైతులు వ్యవసాయ శాఖ అందించే తాజా వాతావరణ సూచనలను నిరంతరం గమనిస్తూ, వ్యవసాయ అధికారుల సలహాల మేరకు పంటలను ఎంపిక చేసుకోవాలని అధికారులు సూచించారు. వర్షాభావ పరిస్థితుల్లో నీటి సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ ఒకేసారి విడుదల చేయాలి

**విద్యారంగ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి**

**సంక్షేమ హాస్టల్ లు అద్దె భవనం లో కాకుండా సొంత భవనం నిర్మించాలి**

**ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు ఎంఈఓ పోస్టులు భర్తీ చేయాలి**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి ఎం. పవన్ చౌహాన్ వంశీ వర్ధన్ రెడ్డి**

**ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విజయవంతమైన 'చలో కలెక్టరేట్**






**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపుమేరకు రంగారెడ్డి జిల్లాలో 'చలో కలెక్టరేట్' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పవన్ చౌహాన్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ వద్ద విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. "హలో విద్యార్థి.. చలో కలెక్టరేట్" అనే నినాదంతో విద్యార్థి హక్కుల సాధన కోసం నాయకులు, విద్యార్థులు కదలివచ్చి ప్రభుత్వ నిర్లక్ష్య తీరుకు వ్యతిరేకంగా తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పవన్ చౌహాన్, సామిడి వంశీ వర్ధన్ రెడ్డి లు మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను గాలికి వదిలేసిందని తీవ్రంగా మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల్లో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా,గత కొద్ది కాలంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్ బకాయిలను విడతల వారీగా కాకుండా, మొత్తం నిధులను ఒకేసారి విడుదల చేయాలని స్పష్టం చేశారు. బకాయిలు రాకపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువుల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ బకాయిలను ఒకేసారి విడుదల చేసి విద్యార్థులను ఆదుకోకపోతే, రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.
విద్యార్థుల పక్షాన రాజీలేని పోరాటం చేసిన ఈ చలో కలెక్టరేట్ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బొంగు అరుణ్ కుమార్ గౌడ్,పత్లావత్ ఆకాష్ నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు భుక్యా వినోద్ నాయక్,జిల్లా నాయకురాలు పార్వతి,మండల నాయకులు జూనొతల భాను ప్రకాష్,ఆందోజు నిఖిల్,వెంకట్ దుర్గా ప్రసాద్, చందు,క్రిష్, అరవింద్,మధు, హర్షిత్,గణేష్, తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థి సంఘం నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అస్సల్ బదల్ గయా.. నఖిల్ చల్ గయా..!

**ఉద్యమకారులకు అవమానం - సమైక్యవాదులకు సన్మానం.. - ఎమ్మెల్యే శంకర్ చెప్పినా వివక్ష చూపిన సమైక్యవర్గం..**

**ఉద్యమంలో పనిచేసింది ఒకరు..ఉద్యమకారులుగా వెలుగుతున్నదొకరు..**

**షాద్ నగర్ తెలంగాణ టీచర్స్ జేఏసీ చైర్మన్ ఎ.శ్రీధర్ రెడ్డి.. - ఎమ్మెల్యే సన్మాన కార్యక్రమంలో వివక్షపై ఉపాధ్యాయుల ఆగ్రహం**





**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
ఉద్యమంలో పగలు, రాత్రి పని చేసింది ఒకరు.. చివరికి ఉద్యమకారులుగా వెలుగు వెలుగుతున్నది మరోకరు.. ఆనాడు ఉద్యమాన్ని వ్యతిరేకించిన వాళ్లే ఈరోజు నాయకులుగా మారి ఉద్యమకారులుగా పేరు తెచ్చుకున్నారు.. అసలైన ఉద్యమకారులకు అవమానం.. సమైక్యవాదులకు సన్మానం.. ఇది ఎక్కడి న్యాయం..? అంటూ షాద్ నగర్ తెలంగాణ టీచర్స్ జేఏసీ చైర్మన్ ఏ.శ్రీధర్ రెడ్డి ప్రశ్నించారు. పట్టణంలో సమావేశమైన ఉపాధ్యాయులు ఇటీవల ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయావరణంలో ఏర్పాటు చేసిన ఉద్యమకారుల సన్మాన కార్యక్రమ నిర్వహణపై చర్చించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ,ఈ నెల 19వ తేదీన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన సొంత ఖర్చుతో అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు చేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని,ఈ సందర్భంగా ఆయనకు మనస్ఫూర్తిగా ఉద్యమ వందనాలు తెలియజేసుకుంటున్నామని తెలిపారు. అయితే 2009 నుంచి 2014 వరకు తెలంగాణ పోరాటంలో భాగస్వాములైన తెలంగాణ టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటీని విస్మరించి తెలంగాణ వ్యతిరేకులను ఎమ్మెల్యే ప్రోత్సహించడం తమకు బాధ కలిగించిందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఉద్యమకారులందరినీ గుర్తించి వారిని కలుపుకోవాలని చెప్పినప్పటికీ ప్రస్తుత జేఏసీ చైర్మన్ తదితరులు ఆనాటి సమైక్యవాది ఐదారు ఉపాధ్యాయ సంఘాలు ఉన్నప్పటికీ వారందరినీ విస్మరించి కార్యక్రమాన్ని నిర్వహించారని ఆరోపించారు. ఉద్యమాన్ని వ్యతిరేకించిన వారందరినీ సంఘ సభ్యులుగా గుర్తించి ప్రాధాన్యత ఇవ్వడం ఆక్షేపణీయమని అన్నారు.పి ఆర్ టి యు,టి పిఎస్ యు,ఏపీ టీఎస్,గిరిజన ఉపాధ్యాయ సంఘం వంటివి ఉన్నప్పటికీ వాటన్నిటినీ విస్మరించి కొందరిని మాత్రమే ఉద్యమకారులుగా ప్రకటించుకోవడం అన్యాయం అన్నారు.షాద్ నగర్ ప్రాంతంలో పండగ రోజుల్లో కూడా ఉద్యమాన్ని కొనసాగించి ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడినందుకు తెలంగాణ టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ చేసిన కృషి మరువలేనిది అన్నారు.ధూమ్ ధాం, వంటావార్పు, మానవహారం లాంటి ఎన్నో కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నట్లు వెల్లడించారు. ఇలా ఏకపక్షంగా కార్యక్రమాన్ని నిర్వహించడం బాధాకరమని తెలిపారు. ఆనాటి పోరాట సంఘాలు, నాయకులు,కుల సంఘాలు,ఇతర సంఘాల ద్వారా వివరాలు సేకరించి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదని అన్నారు. భవిష్యత్తులోనైనా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించకుండా అందరినీ సమైక్యంగా ముందుకు తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యే శంకర్ వాస్తవాలను గ్రహించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. టిటిజెఏసీ నేతలు సురేష్ కుమార్,అబ్దుల్ మన్నన్, మొహమ్మద్ అలీ, పాండురంగయ్య, వెంకటరెడ్డి, చెన్నూరి రమేష్, నాజర్ అలీ, సత్యనారాయణ, నర్సింలు, మనోహర్,గణేష్ కుమార్, సురేందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, ప్రకాష్,బద్య, బిఎంబి రాజు, ప్రవీణ్ కుమార్, బుచ్చయ్య, బాలరాజు, వెంకటరమణ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

## హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు..

**ఎంపీడీవో సమావేశం మందిరంలో ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం..**






**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
ఫరూఖ్ నగర్ మండల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీకాంత్ అధ్యక్షతన వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు ఆరోగ్యము పరిసరాల పరిశుభ్రత పోషక ఆహారము మరియు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ప్రజలందరూ వర్షా కాలములో వ్యక్తిగత పరిశుభ్రత పాటించుకుంటూ,పరిసరాల పరిశుభ్రత పై శ్రద్ధ తీసుకోవాలని తెలియజేశారు. ఇంటినీపరిశుభ్రతగాఉంచుకుంటూ,వర్షాకాలంలో ఇంటి పరిసరాలలో మురికి నీరు నిలువ ఉంచకుండా చూసుకోవాలని,ఆ మురికి నీళ్లలో ఈగలు,దోమలు ఉత్పత్తి అయి,వివిధ రకాల వ్యాధులను ప్రబలిస్తాయని తెలియజేశారు. దోమలలో అనాపిలిస్ దోమ, క్యూలెక్స్ దోమ,ఎడిస్ (టైగర్ దోమ) అనే వివిధ రకాల దోమలు ఉంటాయని,ఈ దోమల వలనమలేరియావ్యాధి,ఫైలేరియావ్యాధి,డెంగు వ్యాధి మరియు చికెన్ గునియా వంటి వ్యాధులు ప్రబలుతాయని తెలియజేశారు.మలేరియా వ్యాధి మరియు డెంగ్యూ వ్యాధి తీవ్రమైనచో ప్రజల ప్రాణాల కె ముప్పు వస్తుందని చెప్పారు. అందువలన మన ఇంటి చుట్టుపక్కల మరియు గ్రామాలలో దోమలు పెరిగే ఆవాసాలను నీటి నిలువలను ఉండకుండా చూడాలని జె.శ్రీనివాసులు తెలియజేశారూ. ప్రజలందరూ వర్షాకాలంలో దగ్గు,జలుబు,జ్వరము రాకుండా ఉండాలంటే నీళ్లను వేడిచేసుకొని,గోరువెచ్చని నీళ్లు తాగాలని,మనము తీసుకునే ఆహారంలో పోషక పదార్థాలుఉండేహారపదార్థాలను తీసుకోవాలని,ఆహార పదార్థాలలో తాజా ఆకుకూరలు కూరగాయలు,పండ్లు పాలు పెరుగు మరియు గుడ్డు ఉండేటట్లు చూసుకోవాలని చెప్పారు. మంచి పోషకాహారం తీసుకోవడం వలన మానవుని శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి,ఎలాంటి వ్యాధులు రాకుండా,వ్యాధి నిరోధక శక్తి కాపాడుతుందనితెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీకాంత్,అగ్రికల్చర్ ఆఫీసర్ నిశాంత్ కుమార్,ఫరూక్ నగర్ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు,డిప్యూటీ సర్పంచులు, సెక్రటరీలు పాల్గొన్నారు.

# రాజలక్ష్మి కాలనీలో నూతన కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం..

**పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**





**నాగోల్,(ప్రజావినికిడి):**
నాగోల్ డివిజన్ పరిధిలోని రాజలక్ష్మి కాలనీలో నూతనంగా నిర్మించిన "రాజలక్ష్మి కాలనీ కమ్యూనిటీ హాల్" ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు.శ్రీమతి కొలన్ రాజ్యలక్ష్మమ్మ (పెద్దగౌడ్) జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు కొలన్ నర్సింహా గౌడ్, కొలన్ ప్రభాకర్ గౌడ్,కొలన్ చంద్రశేఖర్ ఆజాద్,కొలన్ భరత్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కమ్యూనిటీ హాల్‌ను నిర్మించి కాలనీవాసులకు అంకితం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హాజరై కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, కాలనీ ప్రజలకు సామాజిక,సాంస్కృతిక,శుభకార్యాల నిర్వహణకు ఈ కమ్యూనిటీ హాల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. సమాజానికి ఉపయోగపడే శాశ్వత ఆస్తిని నిర్మించి ప్రజలకు అందించిన దాతలను ఆయన అభినందించారు.అనంతరం యువ నాయకులు చంద్రశేఖర్ అజాద్ పుట్టినరోజు సందర్భంగా కేకు కట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్,మాజీ నాగోల్ స్కూల్ కమిటీ అధ్యక్షులు బద్దం వెంకటేష్ గౌడ్,సీనియర్ బీఆర్ఎస్ నాయకులు అనంతుల రాజరెడ్డి,తూర్పుటి చిరంజీవి,రంగేశ్వరి నాయుడు,సతీష్ యాదవ్,శిల్పరెడ్డి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు,స్థానిక ప్రముఖులు,కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాధవ నగర్(ఆర్ఓబి)బ్రిడ్జ్ పనులను పరిశీలించిన తెలుగుదేశం పార్టీ(టి.టిడిపి) నాయకుల బృందం..

**నిజామాబాద్ మాధవనగర్ రైల్వే బ్రిడ్జి నిర్మాణంలో తీవ్ర జాప్యం నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి..**

**ప్రజల పక్షాన పోరాడడానికి (టి.టిడిపి)సిద్ధంగా ఉంది..టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు.**

**టిపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పై బక్కని ఫైర్..**





**నిజామాబాద్,(ప్రజావినికిడి):**
నిజామాబాద్ టిడిపి నేత దేగాం యాద గౌడ్ ఆధ్వర్యంలో,స్థానిక పార్టీ నాయకులతో కలిసి నిజామాబాద్ పట్టణంలో నిర్వహించిన ఈకార్యక్రమానికి,ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు,షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే,మాజీ రాష్ట్ర అధ్యక్షులు బక్కని నరసింహులు హాజరై బ్రిడ్జి పనులను స్థానిక నాయకులతో కలిసి పర్యవేక్షించడం జరిగింది.అనంతరం పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు,మాట్లాడుతూ,
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిదాదాపుమూడు సంవత్సరాలుగడుస్తున్నా,మాధవ్ నగర్ రైల్వేబ్రిడ్జిని పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు.ఇప్పుడు ఆగస్టు 31 లోపు నిర్మాణ పనులు పూర్తి చేయాల్సి ఉండగా,ఇప్పటికి కూడా నిధులు విడుదల చేస్తామని పేపర్ స్టేట్మెంట్ ఇవ్వడం పేపర్ల వరకే పరిమితం అవుతుంది కానీ పనిలో ఎలాంటి మార్పు కనబడటం లేదని,కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రత్యేక చొరవ తీసుకొని సమయానికి పనులు పూర్తి అయ్యేలా చూడాలని అన్నారు.నిజామాబాద్ నగర ప్రజలు మరియు పరిసర ప్రాంతాల గ్రామ ప్రజలు,నిత్యం హైదరాబాద్ వెళ్ళే వేలాది మంది ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న మాధవనగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబి) నిర్మాణం తీవ్ర జాప్యానికి గురికావడం పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.ఈ రైల్వే బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే నగరంలోని వేలాది మంది ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు తగ్గి,రాకపోకలు సులభతరం అవుతాయి. అయితే పనులు ప్రారంభమై(6)దాదాపు ఆరు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటికీప్రజలకుఅందుబాటులోకి రాకపోవడం బాధాకరం.అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం 2022 జనవరి 27న పనులు ప్రారంభమైనప్పటికీ,అనంతరం పనులు పలుమార్లు నిలిచిపోయాయి.మరల 2022 సెప్టెంబర్‌లో పనులు ప్రారంభించినా,ఆశించిన వేగంతో కొనసాగలేదు.(2025 మే)వరకుపనులు పూర్తవుతాయని అధికారులు ప్రకటించినప్పటికీ,ఆగడువుకూడాదాటిపోయింది.
ప్రస్తుతం 2026 ఆగస్టుచివరినాటికిపూరి చేస్తామనిచెబుతున్నప్పటికీ, ప్రజలకు ఆ హామీపై విశ్వాసంతగ్గుతోంది .ఇప్పటివరకు సుమారు 60 శాతం పనులుమాత్రమేపూర్తయ్యాయని సమాచారం.మిగిలిన పనులు నత్త నడకన గాసాగుతున్నాయి. ప్రతిరోజూవేలాదిమంది విద్యార్థులు, ఉద్యోగులు,వ్యాపారులు,అత్యవసర సేవలకు వెళ్లే ప్రజలు ఈ ప్రాంతంలోని ప్రజలు తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన విచారం వ్యక్తం చేశారు.

**వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణం..**

కనెక్టివిటీ రోడ్డు సరిగా లేక, దుమ్ము,బురద,ట్రాఫిక్ రద్దీ కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంబులెన్స్‌లు,స్కూల్ బస్సులు,అత్యవసర వాహనాలు కూడా ఆలస్యంగా గమ్యస్థానాలకు చేరుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.దీని వల్ల ప్రజల సమయం,ఇంధనం వృథా అవుతోంది.ఈ ప్రాజెక్టు ఆలస్యానికి అసలు కారణాలను ప్రభుత్వం ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలి.నిర్మాణ పనులు ఎందుకు నెమ్మదిగా జరుగుతున్నాయి.?ఎలాంటి సాంకేతిక,పరిపాలనా లేదా నిధుల సమస్యలు ఉన్నాయి? అనే విషయాలపై అధికారిక ప్రకటన విడుదల చేయాలి.నగర అభివృద్ధి కోసం అత్యంత కీలకమైన ఈ ప్రాజెక్టును ఇకపై నిర్లక్ష్యం చేయకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బక్కిని నర్సింలు ప్రజల తరుపున డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వశీ దక్షిణ మధ్య రైల్వేఅధికారులుసమన్వయంతో పనిచేసి మిగిలిన పనులను వేగవంతం చేయాలి.

**ప్రజల సహనాన్ని పరీక్షించేలా పనులు సాగడం బాధాకరం:బక్కాని..**

ప్రతి ఎన్నికల సమయంలో ఈ బ్రిడ్జి గురించి హామీలు ఇస్తున్నప్పటికీ,ఆ హామీలు కార్యరూపం దాల్చకపోవడం ప్రజల్లో నిరాశను కలిగిస్తోంది.
మాధవనగర్ రైల్వే బ్రిడ్జి పూర్తయితే నిజామాబాద్ నగర ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. అంతేకాకుండా నగర అభివృద్ధికి కొత్త ఊపిరి వస్తుంది.వ్యాపారవిద్య,వైద్య రంగాలకు కూడా ఇది ఎంతోఉపయోగపడుతుంది.
అందువల్ల సంబంధిత అధికారులు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి,నిర్దిష్ట గడువులో పనులు పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయాలని తెలుగుదేశం పార్టీ ప్రజల తరుపున విజ్ఞప్తి చేస్తుంది.ఈ ప్రాజెక్టుపై ప్రతినెలా పురోగతి నివేదిక విడుదల చేసి పారదర్శకత పాటించాలని కూడా కోరుతున్నారు.
ప్రజల కలల బ్రిడ్జి ఇక ఆలస్యం కాకూడదువెంటనే నిర్మాణం పూర్తి చేయాలి. అనే నినాదంతో నగర ప్రజలు తమ గళాన్నివినిపిస్తున్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి మాధవనగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జిని పూర్తిచేసిప్రజలకుఅందుబాటులోకి తీసుకురావాలని తెలుగుదేశం పార్టీ తరుపున కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ నియోజక వర్గం ఇంచార్జీలుబొబ్బనరసింహారావు,కర్రె వినోద్ కుమార్,గోపాల్ రెడ్డి, సోమనారాయణ రెడ్డి,రేంజర్ల నరేష్,రాఘవులు,మల్లికార్జున్,అంబిక సత్యనారాయణ,యువ నాయకులు శ్రీనివాస్ బాబు, సచిన్ పటేల్,దంతాల ఆనంద్,కల్లెడ గంగాధర్,మాజీ మండల అధ్యక్షులు బాల గంగాధర్, కృష్ణారెడ్డి,చిలుకసత్యనారాయణ,గోవర్ధన్ గౌడ్, దత్త కృష్ణ,పట్టణ సీనియర్ నాయకులు శంకర్ ముదిరాజ్,లవంగా రాజు,నటరాజ్,హరిష్ చౌదరి,రషీదా,
లక్ష్మీ యాదవ్, విజయలక్ష్మి,నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# యువత ఆక్రోశానికి..సమాధానమేదీ?

**జులై 23 (ప్రజావినికిడి):**
పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. వరుసగా నాలుగోరోజు కూడా ఉభయ సభల్లో గందరగోళం నెలకొంది. సమావేశాలు సజావుగా సాగడం లేదు. నీట్ లీకేజీపై ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో కాక్రోచ్ జనతాపార్టీ ఆందోళనలకు దిగింది. నీట్ లీకేజీకి బాధ్యతగా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో సంసద్ చలో ఆందోళనకు పిలుపునిచ్చింది. వారి ఆందోళనలో వందశాతం న్యాయం ఉంది. ఎందుకంటే పరీక్షలను కూడా సక్రమంగా నిర్వహించలేని అసమర్థులు...పాలకులు అయినప్పుడు ప్రజలు స్పందిస్తారు. నిలదీస్తారు. నీట్ పరీక్ష వల్ల జరిగిన గందరోగళం ఎందరినో బలితీసుకుంది. ఎందరో తల్లిదండ్రులు క్షోభకు గురయ్యారు. దీనిని ఓ చిన్న సమస్యగా ప్రభుత్వం భావించి ఉండవచ్చు. కానీ విద్యార్థులకు మాత్రం ఇది జీవన్మరణ సమస్య. ఇకపోతే నాలుగు రోజులుగా గందరగోళం జరుగుతున్నా ప్రధాని మోడీ మౌనం వీడడం లేదు. కేవలం ఎక్స్ వేదికగా కఠినంగా వ్యవహరిస్తామని, నీట్ దోషుల కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేస్తామని ప్రకటించి చేతులు దులుపుకున్నారు. దేశంలో ఓ పెద్ద ఆందోళన జరుగుతంటే ఇదేనా ప్రధానిగా ఉన్న వ్యక్తి చేయాల్సిన పని. మణిపూర్ అల్లర్లు, ఢిల్లీలో రైతుల ఆందోళన, నీట్ పరీక్షా పేపర్ లీకేజీ, అయోధ్య విరాళాల చోరీ..ఇటీవల వరుసగా జరిగిన సంఘటనలు దేశాన్ని కుదిపేస్తున్నాయి. వీటిపై పార్లమెంటులో చర్చించడం జరగాలి. ప్రధాని మోడీ మౌనం వీడి పార్లమెంట్‌కు వచ్చి, నేరుగా సమాధానం చెప్పాల్సిన ముఖ్యమైన అంశాలు. దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్‌ను మౌనమునిగా విమర్శించిన మోడీ ఇప్పుడు అంతకు మించి మౌనంగా మారారు. పార్లమెంట్ జరుగుతన్నా రాకుండా చోద్యం చూస్తూ ఎక్స్‌లో పోస్టులు పెట్టడం సరికాదు. ఇక్కడ సమాధానం చెప్పడం అంటే దేశప్రజలకు సమాధానం చేరవేయడంగా గుర్తించాలి. బాధ్యతగల ప్రధానిగా మోడీ పార్లమెంట్‌కు వచ్చి సమాధానం ఇవ్వాలి. కానీ అలా జరగడం లేదు. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి లేదు. ఆయన వందిమాగధులు ఇదంతా విపక్షాలతో తమకున్న పంచాయితీలాగా సవాళ్లు విసరుతున్నారు. దేశం తీవ్ర ఆందోళనలో ఉంటే ఇదేనా పాలక పార్టీ వ్యవహరించే తీరు. ఇకపోతే దేశంలోని వ్యవస్థల్లో అవినీతి పాతుకుపోయిందనడానికి నీట్ పేపర్ లీకేజీ వంటివి పరాకాష్టగా చూడాలి. అవినీతి అన్నది రాజకీయ నాయకుల హక్కుగా మారింది. ప్రజలను ఏమార్చి, అధికారం చేపట్టగానే, ఓటు బ్యాంకు రాజకీయాలు తప్ప దేశహితం, దేశాన్ని ముందుకు తీసుకుని వెళ్లేందుకు అసవరమైన నిర్ణయాలు తక్కువే జరుగుతున్నాయి. ఇటీవల రామమందిరంలో విరాళాల చోరీ ఘటన తెలిసిందే. అవినీతి కేసుల్లో దోషులకు మరణశిక్ష విధించాలి. అవినీతి సాధారణమేనని సగటు భారత పౌరులు ఆలోచించే పరిస్థితి నెలకొన్నది. దొరికే వరకు కూడా ఇది తప్పు అని కూడా భావించడంలేదు. వ్యవస్థలో అవినీతిని రూపుమాపాలని ప్రభుత్వం నిజంగా భావిస్తే, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి. చట్టాన్ని సవరించాలి. దోషులకు మరణ శిక్ష విధించేలా మార్పులు చేయాలి. ఉన్న చట్టాలతోనే కఠిన శిక్షలు విధించాలి. ఇకపోతే దేశంలో విద్యా వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందనడంలో ఎలాంటి



సందేహం అక్కర్లేదు. గత పదేళ్లలో ఏకంగా 152 పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. సగటున నెలకు ఒక పేపర్ లీక్ అవుతున్నా బాధ్యులైన వారికి పడిన శిక్షలు మాత్రం సున్నా అని ధ్వజమెత్తారు. నిజంగానే ఇది ముమ్మాటికీ నిజం. నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీకి నిరసనగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడానికి ముందే ప్రధాని మోడీ పార్లమెంటులో స్పందించి ఉంటే ఈ గందరగోళం చెలరేగేది కాదు. ప్రతి ఆందోళనను రాజకీయ కోణంలో చూడడం, విపక్షాలను తిట్టిపోయడం వల్ల సమస్యలను పాలకులు గుర్తించడం లేదు. ఒకప్పుడు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిన భారత విద్యా వ్యవస్థ.. అక్రమాలు, లీకేజీలకు నిలయంగా మారింది. దేశంలో పేపర్ లీకేజీలు ఒక పెద్ద మాఫియాగా మారాయి. దీని వెనుక ఉన్న బడాబాబులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతూ వస్తోంది. జంతర్ మంతర్ వద్ద భారతీయ యువత నిరసనలను సీరియస్‌గా తీసుకోవాల్సి ఉండగా, దానిని అణచివేయడం ఎలా అన్న ఆలోచననే అధికారపక్షం ఆలోచన చేయడం సరికాదు. నిరసనల్లో లక్ష మందికి పైగా యువకులు, విద్యార్థులు పాల్గొని ఉంటారని ఫోటోలు స్పష్టంగా సూచిస్తున్నాయి. తొలుత ఒక మార్చ్‌గా అనుకున్నది తరువాత నిరసన ప్రదర్శనగా పరిణమించింది. ఎంతోకాలంగా ఆగ్రహంతో ఉన్న యువత ఈ అవకాశాన్ని అనుకూలంగా తీసుకుని, వెల్లువెత్తి జనసంద్రంగా మారినట్లు మనకు కనిపిస్తోంది. మన దేశంలో రాజకీయ పార్టీల ర్యాలీలకు డబ్బులు, ఇతర ప్రలోభాలతో జనాన్ని సమీకరించడం పరిపాటి. అయితే ఈ నిరసన ప్రదర్శన అలా జరగలేదు. జంతర్ మంతర్‌కు చేరిన వారందరూ తమకు తాముగా స్వచ్ఛందంగా వచ్చినవారే. ప్రతి ఒక్కరూ సామాజిక మాధ్యమాలలో విజ్ఞప్తులకు ప్రతిస్పందించి స్వచ్ఛందంగా వచ్చినవారే. ఎవరి ప్రయాణ ఏర్పాట్లు వారే చేసుకుని, సుదూర ప్రాంతాల నుంచి నడిచి వచ్చినవారు చాలామంది ఉన్నారు. ఇంకో ముఖ్య విషయమేమంటే వచ్చిన వారిలో యువ మహిళల శాతం అత్యధికంగా ఉండడం. ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నవారిలో అత్యధికులు ఇటువంటి నిరసనలలో తొలిసారి పాల్గొన్నవారే కావడం మరో వాస్తవం. కేవలం నీట్ తదితర ప్రశ్నపత్రాల లీక్‌కు రగిలిపోయి మాత్రమే యువత జంతర్ మంతర్ వద్ద ధర్నాకు రాలేదని ఖచ్చితంగా చెప్పవచ్చు. దేశంలో పెచ్చరిల్లు తోన్న నిరుద్యోగం, అవినీతిమయమైన అధికార వ్యవస్థలు, రాజకీయ పార్టీల కపటాలు అన్నీ కలగలిపి వారిని ఈ నిరసనలో పాల్గొనేలా ప్రోత్సహించాయనే చెప్పాలి. విద్యాభ్యాసాన్ని పూర్తిచేసుకుని ఉద్యోగాలను వెతుక్కుంటున్న వారు, నియామకాలలో అవకతవకలకు బాధితులైనవారు ఎందరో ఆ నిరసనకారుల్లో ఉన్నారని చెప్పక తప్పదు. దేశ పాలనావ్యవస్థల్లో అవినీతి మితిమీరి, రాజకీయ అవినీతి పెరిగి పోవడం, పాలకుల విలాసాలు, ప్రజలేమో అవస్థల పాలవుతున్న తీరు కారణంగా యువత నిరసనలకు ఉద్యమించిందని చెప్పక తప్పదు. దీనికి విదేశీ హస్తం ఉందనో లేదా మరే ఇతర కారణాలనో చూపి మసిపూసి మారేడుకాయ చేసే ప్రయత్నాలు కూడా మంచిది కాదు. సమస్యలను గుర్తించి పాలకులు తమ తీరును మార్చుకోవాలి. ఇది కేంద్ర రాష్ట్రాల పాలకులుకు ఓ హెచ్చరిక కావాలి. అలాగే ఈ యువ నిరసన ఒక ఆరంభం మాత్రమే. ఇది దావానలంలా విస్తరించినా ఆశ్చర్య పోనవసరం లేదు. పాలకులు బుద్ధి తెచ్చుకుని మారకపోతే యువత చరిత్ర సృష్టిస్తుందని చెప్పక తప్పదు.

## కోచింగ్ సెంటర్లకు దాసోహంగా మారిన నీట్

**వెంటనే రద్దు చేసి, రాష్ట్రాలకే బాధ్యతలు ఇవ్వాలి**

**విద్యార్థుల ఆందోళనకు మద్దతు పలికిన మాజీ సిఎం స్టాలిన్**

**చెన్నై,జులై 23 (ప్రజావినికిడి):**



ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నీట్‌కు వ్యతిరేకంగా విద్యార్థులు చేపట్టిన నిరసనలపై తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ స్పందించారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులకు తన పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పోస్టు పెట్టారు. నీట్ పరీక్షను నిలిపివేయడమే విద్యార్థుల సమస్యలకు ఏకైక పరిష్కారమని పేర్కొన్నారు. 'రాష్ట్రాలను నమ్మండి.. నీట్‌ను రద్దు చేయండి' అని డిమాండ్ చేశారు. నీట్ ప్రవేశపెట్టిన మూడు ప్రధాన లక్ష్యాల్లోనూ ఈ వ్యవస్థ పూర్తిగా విఫలమైందని స్టాలిన్ ఆరోపించారు. విద్యలో సమాన అవకాశాలు కల్పించడం, పారదర్శకత పెంచడం, నాణ్యమైన విద్యను ప్రోత్సహించడం వంటి లక్ష్యాలు సాధించడంలో నీట్ విఫలమైందని విమర్శించారు. పాఠశాల విద్యా వ్యవస్థను బలహీనపరిచి, కోచింగ్ సెంటర్ల ఆధిపత్యాన్ని పెంచే పరిస్థితిని నీట్ తీసుకువచ్చిందని పేర్కొన్నారు. విద్యార్థుల ఆవేదన, ఆందోళనలు కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కావాలని స్టాలిన్ వ్యాఖ్యానించారు. విద్యార్థుల భవిష్యత్తు, సామాజిక న్యాయం, రాష్ట్రాల హక్కులను దృష్టిలో ఉంచుకుని కేంద్రం తన వైఖరిని పున:సమీక్షించాల్సిన అవసరం ఉందని సూచించారు. సామాజిక న్యాయాన్ని పరిరక్షించాలంటే నీట్ రద్దు అత్యవసరమని స్పష్టం చేశారు. గ్రామీణ, పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నీట్ అన్యాయం చేస్తోందని అభిప్రాయపడ్డారు. విద్యార్థుల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని స్టాలిన్ స్పష్టం చేశారు.

------------------------------

## దమ్ముంటే నీట్‌పై చర్చకు రావాలి

**విపక్షాలకు బిజెపి అధ్యక్షుడు నితిన్ నబిన్ సవాల్**



**న్యూఢిల్లీ,జులై 23(ప్రజావినికిడి)::** దేశంలో ప్రకంపనలు పుట్టిస్తోన్న నీట్ పరీక్ష వ్యవహారం, పేపర్ లీక్‌ల అంశంపై పార్లమెంట్ వేదికగా ఓపెన్ డిబేట్‌కు సిద్ధమా అని భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ విపక్షాలకు సవాల్ విసిరారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో పాటు విపక్ష కూటమి పార్లమెంట్‌లో చర్చకు రాకుండా పారిపోతోందని, సభ ముందుకు వస్తే వారి 'ద్వంద్వ నీతి' బయట పడుతుందనే భయంతోనే వెనకడుగు వేస్తున్నారని నితిన్ నబిన్ ఆరోపించారు. పేపర్ లీక్ దోషులకు కఠిన శిక్షలు ఖరారు చేసేందుకు 'ఫాస్ట్ ట్రాక్ కోర్టులు' ఏర్పాటు చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రకటన అనంతరం రాహుల్ గాంధీ తీవ్ర విమర్శల నేపథ్యంలో బీజేపీ అధ్యక్షుడు ఈ వ్యాఖ్యలు చేశారు. మీడియాతో మాట్లాడిన నితిన్ నబిన్ ప్రతిపక్షాల తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'విద్యార్థులు, యువత భవిష్యత్తుకు సంబంధించి ప్రతి అంశంపైనా లోక్‌సభలో చర్చించేందుకు ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి సిద్ధంగా ఉంది. ఔఇఇ÷ సహా ఏ అంశంపైనైనా చర్చకు మేము సిద్ధం, మీరు సిద్ధమా? పార్లమెంట్ వేదికగా చర్చకు రావాలని రాహుల్ గాంధీకి సవాల్ విసురుతున్నాం' అని ఆయన అన్నారు. 'రాహుల్ గాంధీ రాజకీయ ప్రస్థానం అంతా పారిపోవడమే. దాదాపు 50-60 ఏళ్లుగా యువతను వంచించడం, రెచ్చగొట్టడం, దారి మళ్లించడమే కాంగ్రెస్ చరిత్ర. అందుకే సభలో చర్చకు వస్తే తమ రంగు బయటపడుతుందని భయపడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. విపక్షాలు యువతను కేవలం నిరసనకారులుగా, 'రాళ్లు విసిరేవారిగా' మాత్రమే చూశాయని, కానీ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం యువతకు సురక్షితమైన, ప్రకాశవంతమైన భవిష్యత్తును అందించేందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

## నీట్‌పై విద్యార్థుల ఆక్రందన సబబే

**దానికి సానుకూలంగా స్పందించాల్సిందే -ప్రభుత్వ విధానాలను తూర్పారా బట్టిన కమల్ హాసన్**

**న్యూఢిల్లీ,జులై 23(ప్రజావినికిడి):**
ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నీట్ పరీక్షకు వ్యతిరేకంగా విద్యార్థులు చేపట్టిన నిరసనలకు ప్రముఖ నటుడు, రాజ్యసభ ఎంపీ కమల్ హాసన్ మద్దతు ప్రకటించారు. విద్యార్థుల ఆందోళనలపై స్పందిస్తూ కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పోస్టు పెట్టారు. 'ఒక బిడ్డ ఏడ్చినప్పుడే మనం వినాల్సింది. కానీ ఎంతోమంది పిల్లలు ప్రాణాలు కోల్పోయే వరకు వేచి చూశాం. నేర్చుకోవడం స్థానంలో శిక్షణ, జిజ్ఞాస స్థానంలో ఆందోళన, ప్రతిభ స్థానంలో నేర ప్రవృత్తి చోటుచేసుకుంది. ఇది కుళ్లిపోయిన వ్యవస్థ' అని వ్యాఖ్యానించారు. విద్యార్థులకు సమాధానాలు, అవకాశాలు అందించాల్సిన వ్యవస్థ వారిని అడ్డంకులు, ఒత్తిళ్లు, నిరాశల వైపు నెట్టివేస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 'పిల్లలకు సమాధానాల బదులుగా




అడ్డంకులు, లాఠీలు ఎదురైతే అది ఒక దేశ వైఫల్యానికి సంకేతం' అని పేర్కొన్నారు. సామాజిక కార్యకర్త, విద్యా సంస్కరణల కోసం పోరాడుతున్న సోనమ్ వాంగ్‌చుక్‌ను ఉద్దేశించి కమల్ హాసన్ ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. 'దేశానికి రాబోయే ప్రయాణంలో మీ అవసరం ఉంది. దయచేసి మీ నిరాహార దీక్షను విరమించండి' అంటూ కోరారు.అదేవిధంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన భావోద్వేగ సందేశం ఇచ్చారు. 'భారతదేశ బిడ్డలారా.. మీరే మాలో ఉత్తములు. మీరు మీ కర్తవ్యాన్ని నెరవేర్చారు. ఇప్పుడు దేశం మీకు తన కర్తవ్యాన్ని నెరవేర్చాల్సిన సమయం వచ్చింది. మీ కలలు ఎల్లప్పుడూ మా వైఫల్యాల కన్నా ఉన్నతంగా నిలవాలి' అని పేర్కొన్నారు.
జంతర్ మంతర్ వద్ద కొనసాగుతున్న నీట్ వ్యతిరేక నిరసనలకు రాజకీయ, సామాజిక వర్గాల నుంచి మద్దతు పెరుగుతున్న నేపథ్యంలో కమల్ హాసన్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. విద్యార్థుల భవిష్యత్తు, విద్యావిధానం, ప్రవేశ పరీక్షలపై జాతీయ స్థాయిలో చర్చ మళ్లీ వేడెక్కుతోంది.

## శాస్త్రీయ అధ్యయనాల ఈ20 తర్వాతే నిర్ణయం

**పెట్రోల్‌లో 20 శాతానికి మించి ఇథనాల్..?**

**ఈ85 ఇంధనం ఫ్లెక్స్ ఫ్యూయల్ వాహనాలకే**

**ఈ20 వల్ల ఇంజిన్ సమస్యలకు ఆధారాలు లేవన్న సురేశ్ గోపీ**

**20 కోట్ల ద్విచక్ర వాహనాలు, 3 కోట్ల కార్లు ఈ20పై నడుస్తున్నట్లు వెల్లడి**

**ఈ20తో కాలుష్యం తగ్గి పనితీరు మెరుగుపడుతుందని స్పష్టీకరణ**



**జులై 23 (ప్రజావినికిడి):**
పెట్రోల్‌లో ప్రస్తుతం అమల్లో ఉన్న 20 శాతం ఇథనాల్ మిశ్రమాన్ని మరింత పెంచే అంశంపై ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. దీనిపై భవిష్యత్తులో నిర్ణయం తీసుకునే ముందు శాస్త్రీయ అధ్యయనాలు, సాంకేతిక పరిశీలనలు, అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటామని తెలిపింది.లోక్‌సభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు కేంద్ర పెట్రోలియం, సహజవాయు శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపీ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఆటోమొబైల్ తయారీ సంస్థలు, చమురు మార్కెటింగ్ కంపెనీలు, పరిశోధనా సంస్థలతో సంప్రదింపులు జరిపిన తర్వాతే తదుపరి నిర్ణయం ఉంటుందని పేర్కొన్నారు.85 శాతం ఇథనాల్, 15 శాతం పెట్రోల్‌తో కూడిన 'ఈ85' ఇంధనాన్ని కేవలం ఫ్లెక్స్ ఫ్యూయల్ వాహనాల కోసం మాత్రమే ప్రవేశపెట్టామని, ఇది దేశవ్యాప్తంగా పెట్రోల్‌లో ఇథనాల్ శాతాన్ని పెంచినట్లు కాదని మంత్రి వివరణ ఇచ్చారు. భారత్‌లో ఇథనాల్ బ్లెండెడ్ పెట్రోల్ కార్యక్రమాన్ని నీతి ఆయోగ్, ఏఆర్ఏఐ, సియామ్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం, చమురు సంస్థలు తదితర సంస్థల సలహాలతో శాస్త్రీయంగా అమలు చేస్తున్నామని తెలిపారు.దేశవ్యాప్తంగా 20 కోట్లకు పైగా ద్విచక్ర వాహనాలు, 3 కోట్లకుపైగా పెట్రోల్ కార్లు 'ఈ20' ఇంధనాన్ని వినియోగిస్తున్నప్పటికీ, ఇథనాల్ కారణంగా ఇంజిన్ దెబ్బతిన్నట్లు లేదా అసాధారణ సమస్యలు తలెత్తినట్లు ఎలాంటి నిర్ధారిత ఆధారాలు లేవని కేంద్రం వెల్లడించింది. వాహన తయారీ సంస్థలు కూడా ఈ20 వాడుతున్న వాహనాలకు వారంటీ కొనసాగిస్తున్నాయని పేర్కొంది.ఈ20 ఇంధనం వల్ల కొంతమంది పాత వాహనాల్లో ఇంధన సామర్థ్యం 3 నుంచి 5 శాతం వరకు తగ్గే అవకాశం ఉన్నప్పటికీ, మెరుగైన దహన ప్రక్రియ, తక్కువ కాలుష్యం, మంచి యాక్సిలరేషన్ వంటి ప్రయోజనాలు ఉన్నాయని మంత్రి తెలిపారు.ఇథనాల్ మిశ్రమ కార్యక్రమం వల్ల ఇప్పటివరకు రూ.1.97 లక్షల కోట్ల విదేశీ మారక ద్రవ్యం ఆదా కావడంతో పాటు 316 లక్షల మెట్రిక్ టన్నుల ముడి చమురు దిగుమతులు తగ్గాయని తెలిపారు. 952 లక్షల మెట్రిక్ టన్నుల కార్బన్ ఉద్గారాలు తగ్గడంతో పాటు రైతులకు రూ.1.66 లక్షల కోట్లకు పైగా ఆదాయం చేరిందని కేంద్రం వెల్లడించింది.

## తిరుమలపై ఆంజనేయస్వామి విగ్రహ చోరీ కేసును 24 గంటల్లోనే ఛేదించిన పోలీసులు..

**మంత్రి ఆనం అభినందనలు**

**తిరుమల ఘాట్ రోడ్డులోని 7వ మైలు వద్ద విగ్రహ అపహరణ**

**24 గంటల్లోనే నిందితుడిని పట్టుకున్న పోలీసులు**

**దేవాలయాల వద్ద భద్రతను పటిష్ఠం చేయాలని ఆనం ఆదేశాలు**



తిరుమల ఘాట్ రోడ్డులోని 7వ మైలు వద్ద చోటుచేసుకున్న ఆంజనేయస్వామి విగ్రహ అపహరణ కేసును కేవలం 24 గంటల్లోనే ఛేదించిన తిరుపతి జిల్లా పోలీసులను ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రశంసించారు. పక్కా ప్రణాళికతో వేగవంతమైన దర్యాప్తు జరిపి నిందితుడిని అదుపులోకి తీసుకోవడంతో పాటు, స్వామివారి విగ్రహాన్ని సురక్షితంగా స్వాధీనం చేసుకోవడం పోలీసుల సమర్థతకు, అంకితభావానికి నిదర్శనమని ఆయన కొనియాడారు.తిరుమల వంటి ప్రపంచ ప్రసిద్ధి గాంచిన అత్యంత పవిత్రమైన ఆధ్యాత్మిక క్షేత్రాల్లో భద్రతా వ్యవస్థను మరింత కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి అన్నారు. తిరుమలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రధాన దేవాలయాల వద్ద భద్రతా ఏర్పాట్లను తక్షణమే పటిష్ఠం చేయాలని సంబంధిత దేవాదాయ, పోలీస్ అధికారులను ఆదేశించారు. ఆలయ ప్రాంగణాల్లో సీసీటీవీ నిఘాను నిరంతరం పర్యవేక్షించాలని, భద్రతా సిబ్బంది గస్తీని పెంచి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన భద్రతా చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని చెప్పారు.
దేవతా విగ్రహాలను అపహరించడం లేదా ఆలయ ఆస్తులు, సెంటిమెంట్లతో ఆడుకునే దుశ్చర్యలకు పాల్పడే వారిపై కూటమి ప్రభుత్వం అత్యంత కఠినమైన వైఖరిని అవలంబిస్తుందని మంత్రి హెచ్చరించారు. కోట్ల మంది భక్తుల నమ్మకాలకు, భావోద్వేగాలకు భంగం కలిగించే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని తేల్చిచెప్పారు. భవిష్యత్తులో ఏ పుణ్యక్షేత్రంలోనూ ఇలాంటి అపచారాలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# బోల్డ్ సన్నివేశాల్లో నటించలేను: కాజల్



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ మరోసారి తన వ్యక్తిగత అభిప్రాయాలను స్పష్టంగా వెల్లడించారు. సినిమాల్లో బికినీ, బోల్డ్ సన్నివేశాలు, రొమాంటిక్ సీన్స్‌పై ఇటీవల జరుగుతున్న చర్చల మధ్య ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముఖ్యంగా పెళ్లి తర్వాత హీరోయిన్లు గ్లామర్ పాత్రలు చేయడంపై వస్తున్న విమర్శల నేపథ్యంలో కాజల్ స్పందించిన తీరు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రస్తుతం 'ది ఇండియా స్టోరీ' సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న కాజల్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, కెరీర్ ప్రారంభం నుంచే తాను బికినీ లేదా అతిగా బోల్డ్ సన్నివేశాల్లో నటించడానికి ఆసక్తి చూపలేదని తెలిపారు. అలాంటి పాత్రలు చేయడం తనకు వ్యక్తిగతంగా అసౌకర్యంగా అనిపిస్తుందని, అందుకే ఎన్నో భారీ చిత్రాలను కూడా వదులుకున్నానని వెల్లడించారు. సినిమాల కోసం లేదా డబ్బు కోసం నా వ్యక్తిత్వాన్ని మార్చుకోలేను. నాకు కొన్ని విలువలు, సిద్ధాంతాలు ఉన్నాయి. వాటిని నేను ఎప్పుడూ రాజీ పడను. తెరపై బోల్డ్ సీన్స్ చేయాల్సిన అవసరం ఉందని నేను భావించను అని కాజల్ స్పష్టం చేశారు. తల్లి అయిన తర్వాత తన ఆలోచనల్లో మరింత మార్పు వచ్చిందని కూడా ఆమె తెలిపారు. తన కుమారుడు నీల్ కిచ్లూ పెద్దయ్యాక తన సినిమాలు చూసి గర్వపడాలని కోరుకుంటానని, తన నటించిన పాత్రల గురించి భవిష్యత్తులో తన బిడ్డకు వివరణ ఇవ్వాల్సిన పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతో కథలు, పాత్రల ఎంపికలో మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నట్లు చెప్పారు.

# విశ్వనాథం అండ్ సన్స్ నుంచి కొత్త లుక్ విడుదల




కోలీవుడ్ స్టార్ హీరో సూర్యకు తమిళంతో పాటు తెలుగులోనూ భారీ అభిమాన వర్గం ఉంది. ఇటీవల విడుదలైన 'వీరభద్రుడు' సినిమాతో మాస్ హిట్ అందుకున్న ఆయన, ఇప్పుడు మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. టాలీవుడ్ దర్శకుడు వెంకీ అట్లూరి తెరకెక్కిస్తున్న 'విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. సూర్య పుట్టినరోజు సందర్భంగా చిత్రబృందం విడుదల చేసిన కొత్త పోస్టర్లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముఖ్యంగా బ్రౌన్ కలర్ సూట్‌లో సూర్య కనిపించిన స్టైలిష్ లుక్ అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. చాలా కాలం తర్వాత సూర్యను ఇలాంటి క్లాస్, వింటేజ్ స్టైల్‌లో చూడటం ఫ్యాన్స్‌కు ప్రత్యేకమైన ఆనందాన్ని కలిగిస్తోంది. ఈ పోస్టర్లతో సినిమాపై మరింత హైప్ పెంచిన మేకర్స్ మరో సర్‌ప్రైజ్ కూడా ప్రకటించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన రావడంతో, ఈ కొత్త పాటపై కూడా అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది. వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం కుటుంబ భావోద్వేగాలతో పాటు కమర్షియల్ అంశాలను కలగలిపిన కథతో తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది. సూర్యను కొత్త కోణంలో చూపించే ఈ సినిమా ఆయన కెరీర్‌లో మరో ప్రత్యేక చిత్రంగా నిలుస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో సూర్య బర్త్‌డే పోస్టర్లు ట్రెండింగ్‌లో ఉండగా, సాయంత్రం విడుదల కానున్న రెండో సాంగ్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# టాక్సిస్ ..భిన్నమైన కథాంశంతో రూపొందించిన చిత్రం



కేజీఎఫ్ సిరీస్‌తో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన రాక్ స్టార్ యశ్ నటిస్తున్న తాజా పాన్ ఇండియా చిత్రం 'టాక్సిక్: చిత్రం ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇటీవల విడుదలైన టీజర్, ప్రోమో వీడియోలు, పాటల్లో కనిపించిన బోల్డ్ కంటెంట్ సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీసింది. ఈ నేపథ్యంలో చిత్ర నిర్మాత కె. వెంకట నారాయణ తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో సినిమాపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టాక్సిక్ సాధారణ కమర్షియల్ సినిమా కాదని, తాము ఇప్పటివరకు నిర్మించిన చిత్రాల కంటే పూర్తిగా భిన్నమైన కథాంశంతో రూపొందించామని ఆయన తెలిపారు. ప్రేక్షకులు థియేటర్లలో ఈ సినిమాను చూసిన తర్వాత తప్పకుండా కొత్త అనుభూతిని పొందుతారని, సినిమా ముగిసిన తర్వాత చిత్ర బృందాన్ని అభినందిస్తారనే పూర్తి నమ్మకం తనకు ఉందని పేర్కొన్నారు. అంతేకాకుండా, 'టాక్సిక్' ఒక కల్పిత కథ ఆధారంగా రూపొందిన సినిమా అని, ముఖ్యంగా పెద్దల కోసం రూపొందించిన ప్రత్యేక కథనమని ఆయన స్పష్టం చేశారు. సినిమా టైటిల్‌కు తగ్గట్టుగానే ఇందులో భావోద్వేగాలు, యాక్షన్, రొమాన్స్ ప్రేక్షకులను ఆకట్టుకునే అంశాలు ఉంటాయని సంకేతాలు ఇచ్చారు. ఇటీవల విడుదలైన 'మనసాగదే' పాటకు అద్భుతమైన స్పందన లభిస్తోంది. యశ్, తారా సుతారియా మధ్య సాగే ఈ రొమాంటిక్ ట్రాక్ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలిచింది. ముఖ్యంగా పాటలోని విజువల్స్, సంగీతం, ఇద్దరి కెమిస్ట్రీ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ పాటపై హీరోయిన్ తారా సుతారియా కూడా స్పందించారు. పాటలోని కొన్ని సన్నివేశాలను ఎంతో అందంగా చిత్రీకరించారని, చిత్రబృందం విజువల్‌గా అద్భుతమైన అనుభూతిని అందించిందని ఆమె సోషల్ మీడియా ద్వారా పేర్కొన్నారు. దీంతో ఈ పాటకు మరింత క్రేజ్ ఏర్పడింది. భారీ తారాగణంతో రూపొందుతున్న ఈ చిత్రంలో నయనతార, కియారా అద్వానీ, రుక్మిణి వసంత్, హ్యూమా ఖురేషీ, తారా సుతారియా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా పలు భాషల్లో విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# రాజకీయ ఎంట్రీ ఆధారంగా జననాయగన్




తమిళనాడు ముఖ్యమంత్రి, కథానాయకుడు విజయ్ నటించిన చివరి చిత్రం 'జన నాయగన్' తెలుగులో 'జన నాయకుడు' పేరుతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సంక్రాంతికి విడుదల కావాల్సిన ఈ మూవీ సమస్యలను దాటుకుని ఎట్టకేలకు విడుదలైంది. దళపతి వెట్రి కొండాన్ (విజయ్) ఓ ఖైదీగా జైలు జీవితాన్ని గడుపుతుంటాడు. ఓ వ్యాపారవేత్తని అంతం చేయడానికి జైలుపై పడిన ముఠాని ఎదురించి నిజాయతీ కలిగిన జైలు అధికారి (గౌతమ్ మేనన్) దృష్టిని ఆకర్షిస్తాడు. ఆ అధికారి సాయంతో ఆగస్టు 15న క్షమాభిక్ష కింద బయటకొస్తాడు వెట్రి. అంతలోనే ఆ అధికారి ఓ ప్రమాదంలో మరణిస్తాడు. దాంతో అతని కుమార్తె విజ్జి (మమిత బైజు)ని పెంచే బాధ్యతని వెట్రి తన భుజాన వేసుకుంటాడు. చిన్నప్పుడు తల్లి దారుణ హత్యని ప్రత్యక్షంగా చూసిన విజ్జి ప్రతి చిన్న విషయానికీ భయంతో వణికిపోతుంటుంది. ఆమెను ధైర్యవంతురాలిగా మార్చి, సైన్యంలో చేర్పించాలని నిర్ణయించుకుంటాడు. అందుకోసం శిక్షణ కూడా ఇప్పిస్తుంటాడు. ఇంతలో జాన్ హిమ్లర్ (బాబీ దేవోల్) విజ్జిని లక్ష్యంగా చేసుకుని ఆమెని అంతం చేయాలని తన ముఠాని పంపుతాడు. ఇంతకీ విజ్జిని జాన్ హిమ్లర్ లక్ష్యంగా చేసుకోవడానికి కారణమేమిటి? హిమ్లర్ ఎవరు? అతన్ని వెట్రి కొండాన్ ఎలా ఎదిరించాడు?విజ్జిలోని భయాన్ని పోగొట్టి ఆమెని ధైర్యవంతురాలిగా మార్చాడా?లేదా? విద్వేషాల్ని రగిలించడానికి పతకం వేసిన జాన్ హిమ్లర్ అసలు లక్ష్యమేమిటి?ఆయనకీ రాజకీయ నాయకుడు రోజా రంగస్వామి (ప్రకాశ్‌రాజ్)కీ మధ్య సంబంధం ఏమిటన్నది కథ. తెలుగులో విజయంతమైన 'భగవంత్ కేసరి' స్ఫూర్తితో రూపొందిన చిత్రమిది. ఇది మక్కీకి మక్కీ రీమేక్ కానప్పటికీ... ఆ కథలోని ఆత్మ, పాత్రలు పక్కాగా కనిపిస్తాయి. దాంతో తెలుగు ప్రేక్షకులకు అడుగడుగునా 'భగవంత్ కేసరి' సినిమానే గుర్తొస్తుంది. విజయ్ రాజకీయ అజెండా, మితిమీరిన వాణిజ్యాంశాల మధ్య కథలోని అసలు ఆత్మ నలిగిపోయింది. తమిళనాడు ఎన్నికలకు ముందు రూపొందిన ఈ సినిమా విజయ్ రాజకీయ ఆలోచనల్ని, అజెండాని మాత్రం పక్కాగా తెరపై ఆవిష్కరించింది. ఆయనకు రాజకీయంగా లబ్ది చేకూర్చే విషయాలు సినిమాలో అడుగడుగునా కనిపిస్తాయి. ఓ సన్నివేశంలో తమ్ముడూ... అంటూ విజయ్ చేతికి చెర్నాకోల అందిస్తారు ఎంజీఆర్. శత్రువుల భరతం పట్టు అన్నట్టుగా! అవన్నీ విజయ్ స్థాపించిన టీవీకే పార్టీ కార్యకర్తలకూ, ఆయన అభిమానులకూ నచ్చే విషయాలే. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ నేపథ్యంలో తెలుగులో రూపొందించిన సన్నివేశాలు సినిమాకి ప్రధానబలం. అయితే 'జన నాయకుడు'లో ఆ సన్నివేశాలు అంత ప్రభావం చూపించవు. విజ్జి పాత్రలో చోటు చేసుకునే మార్పు మాత్రం తెలుగుకు దీటుగానే తమిళంలో రూపొందింది. డ్యాన్సులతోనూ, పంచ్ డైలాగులతోనూ, మేనరిజమ్స్‌తోనూ విజయ్ అదరగొట్టారు. ముఖ్యంగా కచ్చేరీ పాటలో ఆయన వేసిన స్టెప్‌లు అభిమానులకు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. విజ్జి పాత్రలో మమిత బైజు మంచి నటనని ప్రదర్శించారు. పతాక సన్నివేశాల్లో ఆమె చేసిన పోరాటాలు ఆకట్టుకుంటాయి. పూజా హెగ్డే పాత్ర పరిధి తక్కువే కానీ, ఆమె తెరపై హుందాగా కనిపించారు. బాబీ దేవోల్ పాత్రలో బలం ఉంది. ముఖ్యంగా ద్వితీయార్ధంలో ఆయన పాత్రలో చోటు చేసుకునే మార్పు మంచి డ్రామాని పండిస్తుంది. ప్రియమణి పాత్రలో మలుపు ఆకట్టుకుంటుంది. ప్రకాశ్‌రాజ్, నాజర్, గౌతమ్ మేనన్ పాత్రల పరిధికి తగ్గట్టుగా నటించారు.

# రణ్‌వీర్ ప్రళయ్‌లో దక్షిణాది బ్యూటీ కళ్యాణి ప్రియదర్శన్ ?

బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటిస్తున్న భారీ బ్జడెట్ చిత్రం 'ప్రళయ్'పై ఇప్పటికే సినీ వర్గాల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. తాజా వార్త ఇప్పుడు మరింత ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా దక్షిణాది నటి కళ్యాణి ప్రియదర్శన్ ఎంపికైనట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కళ్యాణి ప్రియదర్శన్ ఇప్పటికే తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో పలు విజయవంతమైన చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు సంపాదించారు. సహజమైన నటన, అందంతో యువతలో ప్రత్యేకమైన ఫాలోయింగ్ ఏర్పరచుకున్న ఆమెకు ఇప్పుడు బాలీవుడ్‌లో భారీ అవకాశం దక్కబోతుందనే వార్త చర్చనీయాంశంగా మారింది. రణ్‌వీర్ సింగ్ వంటి స్టార్ హీరో సరసన నటించే అవకాశం రావడం ఆమె కెరీర్‌లో కీలక మలుపుగా భావిస్తున్నారు. రణ్‌వీర్ సింగ్ తన ఎనర్జిటిక్ స్క్రీన్ ప్రెజెన్స్, విభిన్న పాత్రలతో ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్నారు. అలాంటి హీరోతో కళ్యాణి జోడీ కట్టడం సినిమాపై మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ ఇద్దరి మధ్య కెమిస్ట్రీ ఎలా ఉంటుందో తెలుసుకోవాలని అభిమానులు ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా దక్షిణాది ప్రేక్షకుల్లో కూడా ఈ కాంబినేషన్‌పై చర్చ మొదలైంది. 'ప్రళయ్' చిత్రాన్ని భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. యాక్షన్ సీక్వెన్సులతో పాటు భావోద్వేగాలకు కూడా ప్రాధాన్యత ఇచ్చే కథగా రూపొందుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. అంతర్జాతీయ స్థాయి సాంకేతిక ప్రమాణాలతో సినిమాను రూపొందించేందుకు మేకర్స్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కళ్యాణి ప్రియదర్శన్ ఎంపికపై అధికారిక ప్రకటన రాకపోయినా, త్వరలోనే చిత్రబృందం పూర్తి తారాగణాన్ని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం.





# 'చెన్నై లవ్ స్టోరీ'కి భారీ క్రేజ్.. హాట్ కేకుల్లా అమ్ముడైన ప్రీమియర్ టికెట్లు

యువతరం కథానాయకుడు కిరణ్ అబ్బవరం కొత్త చిత్రం 'చెన్నై లవ్ స్టోరీ' విడుదలకు ముందే బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. రేపు జూలై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానున్న ఈ సినిమాకు ఒకరోజు ముందుగా ఏర్పాటు చేసిన పెయిడ్ ప్రీమియర్లకు అద్భుతమైన స్పందన లభిస్తోంది. తెలుగు రాష్ట్రాల్లోని దాదాపు అన్ని ప్రధాన కేంద్రాల్లో టికెట్లు పూర్తిగా అమ్ముడై, షోలు హౌస్‌ఫుల్ అయ్యాయి. ప్రేక్షకుల నుంచి వస్తున్న భారీ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, పలు థియేటర్ల యాజమాన్యాలు అదనపు స్క్రీన్లను జోడిస్తున్నాయి. హైదరాబాద్‌లోని ప్రసాద్స్, ఏఎంబీ సినిమాస్, పీవీఆర్ వంటి ప్రముఖ మల్టీప్లెక్సులతో పాటు విజయవాడ, వైజాగ్, కాకినాడ, రాజమండ్రి వంటి నగరాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. సోషల్ మీడియాలో చిత్ర బృందం ఈ విషయాన్ని ప్రకటిస్తూ, షోలు సోల్డ్ అవుట్ అయినట్లు వెల్లడించింది. గతంలో కొన్ని చిత్రాలకు ఫలించిన పెయిడ్ ప్రీమియర్ల వ్యూహం, 'చెన్నై లవ్ స్టోరీ' విషయంలోనూ భారీ విజయాన్ని అందుకుంది. ఈ అడ్వాన్స్ బుకింగ్స్ ట్రెండ్ చూస్తుంటే, రేపు విడుదల కానున్న ఈ చిత్రానికి ఘనమైన ఓపెనింగ్స్ ఖాయమని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మొత్తం మీద, విడుదలకు ముందే హౌస్‌ఫుల్ బోర్డులతో ఈ సినిమా ప్రేక్షకులలో భారీ అంచనాలను నెలకొల్పింది. ఈ చిత్రంలో కిరణ్ అబ్బవరం సరసన శ్రీ గౌరీ ప్రియ హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమాకు రవి నంబూరి దర్శకత్వం వహించారు. మాస్ మూవీ మేకర్స్, అమృత ప్రొడక్షన్స్ బ్యానర్లపై ఎస్.కె.ఎన్, సాయి రాజేష్ నిర్మించగా, ధీరజ్ మొగిలినేని సహ నిర్మాతగా వ్యవహరించారు. కథ, స్క్రీన్‌ప్లే బాధ్యతలను దర్శకుడు రవి నంబూరితో కలిసి నిర్మాత సాయి రాజేష్ పంచుకోవడం విశేషం. 'బేబీ' లాంటి బ్లాక్‌బస్టర్ తర్వాత సాయి రాజేష్ అందిస్తున్న కథ కావడంతో 'చెన్నై లవ్ స్టోరీ'పై ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెరిగింది. ఈ చిత్రానికి మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడికానున్నాయి. కిరణ్ అబ్బవరం కెరీర్‌లో ఈ ప్రేమకథ ఎలాంటి విజయాన్ని అందిస్తుందో చూడాలి.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613